
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

5

శ్రీ పొట్టిశ్రీరాములు



నెల్లూరు

జిల్లా వార్తలు

శనివారం 13 ఏప్రిల్ 2024

ఇంటర్మీడియెట్ పరీక్షల్లో మన అమ్మాయిలు సత్తాచాటారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. గతేడాది జూనియర్, సీనియర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లాకు నాల్గవస్థానం రాగా, ఈ ఏడాది జూనియర్ విభాగంలో 8వ స్థానం, సీనియర్లు ఆరవ స్థానంలో జిల్లాను నిలబెట్టారు. అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం రెండు నుంచి మూడు శాతం పెరిగింది.

అమ్మాయిలదే హవా!

- ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలు విడుదల
- రెండు విభాగాల్లోనూ బాలికలదే పైచేయి!
- రాష్ట్రస్థాయిలో జూనియర్లకు 8, సీనియర్లకు 6వ స్థానం

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఈ ఏడాది రెండూ ఒకేసారి విడుదల చేశారు. జిల్లాలో ప్రథమ సంవత్సరం బాలుర జనరల్ విభాగంలో 12,830 మందికి 8,636 మంది (67శాతం), బాలికల జనరల్ విభాగంలో 11,790 మందికి 8,464 మంది (72 శాతం) ఉత్తీర్ణత శాతం సాధించారు. మొత్తం 24,620 మందికి 17,100 మంది ఉత్తీర్ణత (69 శాతం) సాధించడంతో రాష్ట్రస్థాయిలో జిల్లా 8వ స్థానంలో నిలిచింది. ఇక ఒకేషనల్ విభాగంలో బాలరలో 414 మందికి 216 మంది (52 శాతం), బాలికలలో 595 మందికి 431 మంది (72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1009 మందికి 647 మంది (64 శాతం) పాస్ అయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం బాలుర జనరల్ విభాగంలో 10,820 మందికి 8,495 మంది (79 శాతం), బాలికలలో 10,473 మందికి 8,797 మంది (84 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 21,293 మందికిగాను 17,292 మంది (81 శాతం) ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో 6వ స్థానం పొందారు. ఒకేషనల్ బాలుర విభాగంలో 495 మందికి 287 మంది, బాలికలలో 579 మందికి 482 మంది ఉత్తీర్ణత పొందారు. మొత్తం 1074 మందికిగాను 769 మంది (72 శాతం) ఉత్తీర్ణత సొంతం చేసుకున్నారు.



ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు, తదితరులు

మే 24 నుంచి సప్లిమెంటరీ

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలను మే 24 నుంచి జూన్ 1వతేదీ వరకు రోజుకు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఐఓ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలాగే ప్రాక్టికల్ పరీక్షలను మే 1 నుంచి 4వతేదీ వరకు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రీవెరిఫికేషన్, రీకౌంటింట్ ఫీజులను సంబంధిత కళాశాలల్లో ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు చెల్లించాలని, రీ కౌంటింగ్‌కు ప్రతి పేపర్‌కు రూ.260, రీవెరిఫికేషన్‌కు ప్రతి పేపర్‌కు రూ.1300 చొప్పున ఆన్‌లైన్‌లో 24వ తేదీలోపు చెల్లించాలని తెలిపారు. ఫెయిల్ అయిన, ఆశించిన మార్కులు పొందలేకపోయిన విద్యార్థులు ఎలాంటి నిరాశ, నిస్పృహలకు లోను కావద్దని, ఇంటర్‌బోర్డు అండగా ఉంటుందని, తల్లిదండ్రులు కూడా వారిలో మనోధైర్యం నింపాలని కోరారు.

ప్రథమ సంవత్సరం ఫలితాలు

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణత శాతం	రాష్ట్రస్థాయిలో..
2019-20	30,164	18,783	62.26	5
2020-21	వందశాతం	(కరోనాపాస్)		
2021-22	25,374	14,791	58	4
2022-23	25,535	17,042	67	4
2023-24	24,620	17,100	69	8

ద్వితీయ సంవత్సరం ఫలితాలు..

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణత శాతం	రాష్ట్రస్థాయిలో..
2019-20	24,901	17,074	68.56	3
2020-21	వంద శాతం	(కరోనా	పాస్)	
2021-22	25,576	17,190	67	3
2022-23	22789	17,438	77	4
2023-24	21,293	17,292	81	6

వలస ఓటర్లకు ఎర!

- పోలింగ్‌కు రప్పించేందుకు ప్రయత్నం
- వైసీపీ నేతల ముందస్తు ప్రణాళిక

వలేటివారిపాలెం, ఏప్రిల్ 12 : ఇంకా నామినేషన్ల పర్వం ఆరంభమే కాలేదు. పోలింగ్‌కు ఇంకా 30 రోజుల గడువు ఉంది. అయినా వైసీపీ నాయకులు వలస ఓటర్లపై కన్నేశారు. బతుకుదెరువు కోసం వెళ్లిన వారే ఈ ఎన్నికలలో తమ భవితవ్యాన్ని మారుస్తారని బరిలోకి దిగిన అభ్యర్థులు భావిస్తున్నారు. దీంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు బంధువులను ఆశ్రయిస్తున్నారు. దూరప్రాంతాలలో ఉంటున్న వలస పక్షులను గుర్తించి చార్జీలకయ్యే ఖర్చును ముందే అందజేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మే 13న జరిగే పోలింగ్‌కు స్వగ్రామాలకు రావాలని, రాను పోనూ టికెట్లు, భోజన వసతులు కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. కాగా, వలేటివారిపాలెం మండలంలోని 46 పోలింగ్‌బూత్‌లలో 33,118 ఓట్లు ఉన్నాయి. వీటిలో సుమారు 3 వేలకు పైగానే వలస ఓట్లు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఓటర్లను ఎలాగైనా తమ వైపు తిప్పుకునేందుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బెంగుళూరు, హైద రాబాద్, చెన్నై, విజయవాడ తదితర నగరాలలో ఉంటున్న వారికి అవసరమైతే ప్రత్యేకంగా బస్సులు, వాహనాలు సమకూరుస్తామని చెబుతున్నారు. ఈ బాధ్యత ఆయా గ్రామస్థాయి నాయకులకు అప్పగిస్తున్నారు.

వైభవంగా సంగమేశ్వరుడి రథోత్సవం



రథం ముందు యువకుల ఉత్సాహం, రథంలో కొలువుదీరిన ఆదిదంపతులు

సంగం, ఏప్రిల్ 12 : సంగమేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శోభాయమానంగా అలంకరించిన రథంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. ముందుగా ఆదిదంపతు లకు ఉభయకర్తలు పట్టు వస్త్రాలు సమర్పించారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, భక్తుల కరతాళధ్వనుల నడుమ ఉదయం 9.15 గంటలకు ఆలయం నుంచి రథం ముందుకు కదిలింది. రెడ్డివారివీధి, అంజనేయస్వామివీధి, బజారువీధి, స్వామి వివేకానంద కూడలి, బండారుమిట్ట, శివాజీ సెంటర్, సత్రం కూడలి, ఆర్యవైశ్య బజార్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. యువకులు, విద్యార్థులు కేరింతలు కొట్టుతూ భారత్ మాతాకీ జై, హరహర మహాదేవ శంభోశంకర అంటూ నినాదాలు చేశారు. రథాన్ని లాగేందుకు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. రథ చక్రాల కింద గుమ్మడికాయలు పెట్టి కొందరు మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన జనంతో సంగం వీధులన్నీ పోటెత్తింది. ఎండ ఎక్కువగా ఉండటంతో దారి పొడవునా మజ్జిగ, బెల్లం పానకం, ప్రసాదాలు అందచేశారు. గీతాజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. సీఐ రవి నాయిక్, సంగం ఎస్‌ఐ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం ప్రధాన అర్చకుడు టంగుటూరి గోపాలకృష్ణమూర్తి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కాగా, శుక్రవారం తెల్లవారుజామున ఆదిదంపతులు నందీశ్వరుడిపై కొలువుదీరి భక్తులకు దర్శనం ఇచ్చారు.

ఇంటర్ ఫలితాల్లో 'రత్నం' ఘనత

- జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమం

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో డాక్టర్ కిషోర్స్ రత్నం జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళాశాల స్థాపించిన ప్రథమ సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు బైపీసీలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. బైపీసీ విభాగంలో సీహెచ్.జాహ్నవి 440 మార్కులకు 436 సాధించినట్లు చెప్పారు. ఎంపీసీ విభాగంలో జి.మునిసాయి రేవంత్ 470 మార్కులకు 463 సాధించారన్నారు. అలాగే ఎంపీసీ విభాగంలో 450 మార్కులకుపైగా 17 మంది, బైపీసీ విభాగంలో 415 మార్కులకుపైగా 9 మంది విద్యార్థులు రాణించడం గర్వకారణంగా ఉందన్నారు. సమగ్ర బోధన, విద్యావిధానాలు, వినూత్న కార్యాచరణతో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రుల సమష్టి కృషితోనే ఈ విజయాన్ని సాధించామన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, అకడమిక్ అడ్వైజర్ నరసయ్య నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న సిబ్బంది



అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థిని జాహ్నవి

15 నుంచి కడలిలో వేట నిషేధం

- 61 రోజుల పాటు ఆంక్షలు

నెల్లూరు (వ్యవసాయం), ఏప్రిల్ 12 : సముద్రంలో చేపలు, రొయ్యలు సంతానోత్పత్తి కాలం దృష్ట్యా ఈ నెల 15 జూన్ 14వ తేదీ వరకు వేటను నిషేధిస్తున్నట్లు మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. యాంత్రీకరణ పడవలు, మర పడవలు కాకుండా సంప్రదాయక పడవలకు ఇంజను అమర్చని వాటికి మాత్రం ఈ నిషేధం వర్తించదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి వేట సాగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్స్య శాఖ, కోస్ట్‌గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ అధికారులు గస్తీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీన ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌లో మత్స్యకారుల పేర్ల నమోదు కార్యక్రమం జరుగు తుందని పేర్కొన్నారు. బోటు (మోటరైజ్డ్, నాన్ మోటరైజ్డ్) యజమానులు వారి సిబ్బంది వివ రాలతో పాటు పడవ రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జెరాక్స్ కాపీలను తీసుకొచ్చి పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.



మర్రిపాడు : ఎమ్పీడీవోకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు, పక్కన సర్పంచు

బెడిసి కొట్టిన రాజీనామాల వ్యూహం

- వైసీపీ నాయకుల ప్రయత్నానికి గండి
- ముఖం చాటేస్తున్న వలంటీర్లు

మర్రిపాడు, ఏప్రిల్ 12 : సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అధికార పార్టీ నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అందులోభాగంగా వలంటీర్లను ప్రచారానికి వాడుకోవాలనే ఉద్దేశంతో వారిచేత బలవంతంగా రాజీనామా చేయిస్తున్నారు. మర్రిపాడు మండలంలో వైసీపీ నాయకులు చేసిన ప్రయత్నం వికటించింది. మండలంలోని 17 సచివాలయాల పరిధిలో 220 మంది వలంటీర్లు ఉన్నారు. వీరిలో శుక్రవారం సుమారు 150 మంది ద్వారా రాజీనామా చేయించాలని వైసీపీ నాయకులు ప్రయత్నించారు. కానీ శుక్రవారం కేవలం 10 మంది మాత్రమే ఎంపీడీవోకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఉదయం నుంచి కొందరు నేతలు వలంటీర్లకు ఫోన్లు చేసి రాజీనామా చేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి, సచివాలయాలకు రావాలని పిలిచినా ఎవరూ సిద్ధపడలేదు. కొందరు ఫోన్లకు కూడా అందుబాటులో లేకుండా తప్పుకున్నారు. చిన్నమాచునూరు సచివాలయ పరిధిలో వైసీపీ నాయకుడు, సర్పంచ్ కటకం నరసింహారావు తన పరిధిలోని 16మంది వలంటీర్లతో రాజీనామా చేయించి, ఆ పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. అయితే, తమ ఫోన్లు, డివైజ్‌లను సచివాలయంలో అప్పగించకపోవడంతో వారి రాజీనామాను ఆమోదించలేదు. కాగా, రాజీనామా చేసిన ప్రతీ వలంటీరుకు రూ.10వేలు చొప్పున ఇస్తున్నట్లు ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు.

● సీతారామపురం మండలం బసినేనిపల్లి సచివాలయానికి చెందిన 19 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. కలువాయి మండలంలో 27 మంది, వరికుంటపాడు మండలం టీ.కొండారెడ్డిపల్లి, పెద్దిరెడ్డిపల్లి, పామూరుపల్లి, తోటల చెరువుపల్లి, జీ.కొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, తూర్పురొంపిదొడ్ల, నార్త్‌కొండాయపాళెం, విరువూరు, జడదేవి, కాంచెరువు, రామాపురం తదితర గ్రామాలకు చెందిన 80 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. అనంతసాగరం మండలంలోని అనంతసాగరం సచివాలయం-2లో 22 మంది, ఆమనిచిరివేళ్ల 11 మంది, పాతాళపల్లి 14 మంది రాజీనామా చేశారు.

18న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- 25న మధ్యాహ్నం 3 గంటల్లోగా పూర్తి : కలెక్టర్

నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 12 : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని కలెక్టర్ హరినారాయణన్ చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25న మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. లోక్‌సభకు కలెక్టరేట్‌లోని ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. ఆర్వో కార్యాలయం గేటు నుంచి అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. ఇప్పుడు తీసుకున్న వాహనాలకు అనుమతులన్నీ ఈ నెల 17న సాయంత్రంతో ముగుస్తాయని, 18 నుంచి పార్టీ అధ్యక్షుడి వాహనానికి మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలకు నూతన నామినేషన్ పత్రాలను అందచేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్‌లో ఎటువంటి ఖాళీలు ఉండకూడదని, ఫామ్-ఏ, ఫామ్-బీ పత్రాలను ఇంకుతో మాత్రమే సంతకం చేసి అందించాలన్నారు. లేటెస్టు అఫిడవిట్ ఫామ్-26, లేటెస్ట్ నామినేషన్ పత్రాలను మాత్రమే వినియోగించాలన్నారు. ఇంటింటి ప్రచారానికి అనుమతి అవసరం లేదని, అయితే ప్రచారం చేసే ప్రాంతం, ప్రచార సమయం తదితరాలను ఆర్వో కార్యాలయం, పోలీసుస్టేషన్‌లో సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. వ్యక్తిగత విమర్శలతోపాటు కుల, మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని కోరారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ నిర్వహించారు. తొలుత నెల్లూరు లోక్‌సభకు, ఆ తరువాత జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆన్‌లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. రిజర్వు ఈవీఎంలను కూడా కేటాయించారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్వో లవన్న, ఈవీఎం నోడల్ అధికారి పద్మాదేవి, వైసీపీ, బీజేపీ, టీడీపీ, సీపీఎం నాయకులతోపాటు ఎన్నికల సెక్షన్ సూపరిం టెండెంట్ సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏఓ మధు సూధన శర్మ పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

- నెల్లూరులో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి
- నగర అభ్యర్థి నారాయణతో కలిసి ప్రచారం

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 : రానున్న టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని ఎన్డీఏ కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తెలిపారు. నెల్లూరు నగర అభ్యర్థి పొంగూరు నారాయణతో కలిసి ఆయన శుక్రవారం నెల్లూరులోని చిల్డ్రన్స్‌పార్కులో ప్రచారం నిర్వహించారు. వేమిరెడ్డి మాట్లాడుతూ నారాయణ నేతృత్వంలోనే పార్కులు అభివృద్ధి చెందాయని అన్నారు. ఎన్నికల్లో తనను ఎంపీగా, నారాయణను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి నారాయణ మాట్లాడుతూ నెల్లూరును సుందరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 123 పార్కు స్థలాలు ఉండగా వాటిలో దాదాపు 80 పార్కులను అభివృద్ధి చేశానన్నారు. మిగిలినవి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్కులన్నీ సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. అలాగే మూలాపేట ప్రాంతంలో నిర్వహించిన ప్రచారంలో వేమిరెడ్డి, నారాయణలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తె షరణి, తాళ్లపాక అనురాధ తదితరులు పాల్గొన్నారు. 10వ డివిజన్‌లో నారాయణ కుమార్తె షరణి, 45వ డివిజన్‌లో నారాయణ మరో కుమార్తె సింధూర ప్రచారం నిర్వహించారు. అలాగే 48వ డివిజన్‌లో పొంగూరు రమాదేవి ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించారు.



చిల్డ్రన్స్ పార్కులో అభ్యర్థులు వేమిరెడ్డి, నారాయణ

భద్రాచల రాముడికి తలంబ్రాలు



తలంబ్రాల కలశాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కలిగిరి, ఏప్రిల్ 12: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాలచంలోని సీతారాముల కల్యాణానికి భక్తులు గోటితో వలచిన తలంబ్రాలు తీసుకుని శుక్రవారం పయనమాయ్యారు. స్థానిక కలిగిరమ్మ దేవాలయం నుంచి భక్తులు కలశాలలో నింపిన తలంబ్రాలతో గ్రామోత్సవం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రామభక్తులు రామ సంకీర్తనలతో, మేళ తాళాల మధ్య తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మన్నేటి ఫౌండేషన్ అధినేత వెంకటరెడ్డి, ధర్మ ప్రచారక్ సభ్యులు భాస్కర్, అంజమ్మ, రంగారావు, శ్రీహరినాయుడు, ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యం: ఎస్పీ



సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ ఆరీఫ్ హఫీజ్

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 12: జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా పోలీసు వెల్ఫేర్ డే నిర్వహిస్తున్నామని ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం సంక్షేమ దివస్ నిర్వహించారు. సిబ్బంది నుంచి అర్జీలను స్వీకరించారు. వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కంప్లైంట్ సెల్ ఇన్‌చార్జి ఏఎస్ఐ శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ వ్యాన్ ఢీకొని వివాహిత మృతి



మృతి చెందిన వెందోటి లక్ష్మమ్మ

వెంకటాచలం, ఏప్రిల్ 12 : ప్రైవేటు స్కూల్ వ్యాన్ ఢీకొని మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని సర్వేపల్లి రైల్వే గేటు ఇడిమేపల్లి సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈదగాలి గ్రామానికి చెందిన వెందోటి సుబ్రహ్మణ్యం, వెంకటలక్ష్మమ్మ దంపతులిద్దరూ మోటార్‌బైక్‌పై సర్వేపల్లికి వెళ్తుండగా సర్వేపల్లిలో ఒక ప్రైవేటు స్కూల్‌కు చెందిన వ్యాన్ పిల్లలను తీసుకొని ఈదగాలికి వస్తూ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొంది. ఈప్రమాదంలో బైక్‌పై ఉన్న వెంకటలక్ష్మమ్మ తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందగా, భర్త సుబ్రహ్మణ్యంకు గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరిపై అక్రమ మద్యం కేసు

మర్రిపాడు, ఏప్రిల్ 12: అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని శుక్రవారం మర్రిపాడు ఎస్ విశ్వనాథ్‌రెడ్డి అదుపులోకి తీసుకున్నారు. డీసీపల్లిలో మాల్యాద్రి అనే వ్యక్తి నిర్వహిస్తున్న కూల్‌డ్రింక్ షాపులో 10సీసాలు, కృష్ణాపురంలో ప్రభుత్వం మద్యం షాపు నుంచి తీసుకెళ్తున్న వెంగయ్య వద్ద 30సీసాలను గుర్తించామన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రేపు చెన్ను బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి



దివంగత నేత చెన్ను బాలకృష్ణారెడ్డి

రాపూరు (డక్కిలి), ఏప్రిల్ 12 : సేవా కార్యక్రమాలే కాదూ రాజకీయాల్లోనూ తన దైన ముద్రవేసుకున్న రాపూరు మాజీ ఏఎంసీ ఛైర్మన్ దివంగత నేత చెన్ను బాలకృష్ణా రెడ్డి ప్రథమ వర్ధంతి ఆదివారం సంక్రాంతిపల్లిలోని చెన్నూగార్డెన్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వెంకటగిరి మాజీ ఎమ్మెల్యేలు, ఆనం రామనారాయరెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగాప్రసాద్, జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి లతో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి పులవురు ప్రముఖులు హాజరు కానున్నారు. వీరితో పాటు చెన్ను అభిమానులు, వివిధ గ్రామల ప్రజలు వర్ధంతికి హాజరై చెన్నుకు నివాళులర్పించనున్నారు. చెన్ను బాలకృష్ణారెడ్డి ఈ ప్రాంతంలో ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించినట్లు రాపూరు పట్టణ ప్రజలు తెలిపారు.

సిద్ధేశ్వర కోనలో మైనింగ్ పనులపై సర్వే



సిద్ధేశ్వర కోనలో సర్వే చేస్తున్న అధికారులు

సైదాపురం, ఏప్రిల్ 12 : సైదాపురం పంచాయతీ పరిధిలో ఉన్న సిద్దేశ్వర కోన పక్కన ఓపెన్ క్వారీ పనులపై మైనింగ్, రెవెన్యూ అధికారులు శుక్రవారం సర్వే నిర్వహించారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా సిద్దేశ్వర కోన పక్కన మైనింగ్ పనులు చేపడుతున్నారని భక్తుడు ఆదూరు భద్రినాథ్ హైకోర్టును ఆశ్రయించారు. అధికార పార్టీ నాయకుల అండతో మైనింగ్ పనులు చేపడుతున్నారని, గిరి ప్రదక్షిణ కోసం కొండ చుట్టూ ఏర్పాటు చేసిన దారి మైనింగ్ ఆక్రమణలోకి వెళ్ళిందని, దుమ్మూ ధూళి ప్రభావంతో అన్నదానం కార్యక్రమాలు ఆగిపోయా యని, భక్తులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని భద్రినాథ్ తెలిపారు. దీంతో హైకోర్టు ఆదేశాలతో ఈ సర్వే చేశారు. మీడియాను, బయటి వ్యక్తులను రానివ్వకుండా పోలీస్ సహకారంతో మైనింగ్ డీడీ శ్రీనివాస్ కుమార్ సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ నారాయణ పాల్గొన్నారు.

యజమానిపై కార్మికుడి దాడి

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 12: ఉద్యోగం నుంచి తీసేశాడన్న కోపంతో ఓనర్‌పై కార్మికుడు బీరు బాటిల్‌తో దాడి చేశాడు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున నెల్లూరులోని జెడ్పీకాలనీ వాటర్ ట్యాంకు వద్ద జరిగింది. పోలీసుల సమాచారం మేరకు... జెడ్పీ కాలనీ సూర్య పాఠశాల వీధిలో చెరుకూరు భరత్‌చంద్ర కుటుంబం నివసిస్తోంది. ఆయన భరత్‌ట్రావెల్స్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ట్రావెల్స్‌లో డ్రైవర్‌గా వెంగళరావు నగర్‌కు చెందిన అనీల్‌రాజ్ సంవత్సరం నుంచి పనిచేస్తున్నాడు. అతని ప్రవర్తన నచ్చక భరత్‌చంద్ర కొద్ది రోజుల క్రితం పనిలో నుంచి తొలగించాడు. అప్పటి నుంచి అనీల్‌రాజ్ మద్యం సేవించి భరత్‌చంద్ర నివాశం వద్దకు వచ్చి గొడవ చేసి వెళ్లేవాడు. ఈ క్రమంలో శుక్రవారం వేకువజామున భరత్‌చంద్ర ఇంటికి వెళ్లారు. అర్జెంట్‌గా మాట్లాడాలి, వాటర్ ట్యాంక్ వద్దకు రావాలని కోరాడు. దీంతో భరత్‌చంద్ర తన స్నేహితుడు రాజేష్‌తో కలిసి కారులో వాటర్‌ట్యాంక్ వద్దకు వెళ్లాడు. అక్కడ ఉన్న అనీల్‌రాజ్ ఖాళీ బీరు సీసాను పగలగొట్టి భరత్‌చంద్రపై హత్యాయత్నం చేశాడు. బాధితుడికి రక్తగాయాలయ్యాయి. అతనిని స్నేహితుడు రాజేష్ చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించాడు. బాధితుడు వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగదు, మద్యం స్వాధీనం

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, పేకాట స్థావరాలపై దాడుల వివరాలతో పోలీసు కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. దాని ప్రకారం, నెల్లూరులోని సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో తగిన రసీదులు లేకుండా తరలిస్తున్న రూ.1.03 లక్షల నగదు, మనుబోలు పరిధిలో రూ.2.10లక్షలు, చేజర్ల పరిధిలో రూ.1.70 లక్షలు, సంగం పరిధిలో రూ.1.48 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కలువాయి పరిధిలో పేకాట స్థావరంపై దాడులు చేసి నలుగురిని అదుపులోకి తీసుకుని రూ.3,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. చిన్నబజారు పోలీసు స్టేషన్ పరిధిలో 18 మద్యం బాటిళ్లు, మర్రిపాడు పరిధిలో 22, వీకేపాడులో 9, కావలి-2 టౌన్‌లో 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. సెబ్ పోలీసులు 249 సీసాల మద్యాన్ని సీజ్ చేశారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	160
లేయర్ లైవ్	98
స్కిన్ చికెన్	280
స్కిన్‌లెస్	310
లేయర్	167

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 6939
వెండి కిలో ధర	రూ. 86,700
వెండి ఒక గ్రాము	రూ. 88.70

ఇంటర్‌లో భళా..!

• సత్తాచాటిన జిల్లా విద్యార్థులు

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభచాటి ఉత్తమ ఫలితాలు సాధించారు.

- నెల్లూరు (విద్య)

'నారాయణ' విజయ కేతనం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వీ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో బీ నిమిషా శ్రీసాయి 991 మార్కులు, ఎన్‌వీఎన్ అశ్రిత, బీ సాయి వెంకట దుర్గేష్ 989 మార్కులు సాధించారన్నారు. బైపీసీ విభాగంలో వీ మైత్రి 986 మార్కులతో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో డీ మేఘన, సాయిశ్రీ, ఎన్ సాయి అమృత, ఎస్ పూర్ణేష్ 466 మార్కులు, బైపీసీ విభాగంలో సీహెచ్ అక్షయ కార్తీక్, ఐసీ మాలతీ నీరజ 435 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారన్నారు. హెచ్‌పీజీ విభాగంలో ఏపీ సోనియా 467 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంపీసీలో 465 మార్కులకుపైగా 23 మంది, 460 మార్కులకుపైగా 271 మంది, బైపీసీలో 430 మార్కులకుపైగా 32 మంది విద్యార్థులు సాధించారని చెప్పారు.

ఓవెల్‌కు ఉత్తమ ఫలితాలు

ఇంటర్ ఫలితాల్లో ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యా సంస్థ ఛైర్మన్ ఆర్ వేణు తెలిపారు. కళాశాలలో శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీనియర్ బైపీసీలో పీ గీతేశ్వర్ 986, ఎస్‌కే అబ్దుల్ కలామ్ 980, టీ కోమల హారిక 978, ఆర్ రాకేష్ 976, కే అర్పిత 974, టీ యశ్వంత్ నాయుడు 952 మార్కులు సాధించారని చెప్పారు. ఎంఈసీలో జేకే మన్‌ప్రీత్ 912 మార్కులు సాధించాడన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కే సౌమ్యప్రియ, సీహెచ్ యశ్విత 465 మార్కులు, ఎంవీఎస్ హేమంత్, ఎం మోహనప్రియ 464 మార్కులు, పీ రెడ్డిరుష్మిత, ఏ దుర్గా హనుమంత్ ప్రసాద్ 463 మార్కులు, ఈ కృష్ణ వంశీ 461 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో వై నిహిత 435, కే రక్షిత 432 మార్కులు సాధించారన్నారు. మొత్తం మీద ప్రథమ సంవత్సరంలో 95శాతం, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో ప్రమీల, ఈడీ బాలు, ఏజీఎం గంగాధర్, టీమ్ లీడర్స్ సుధీర్, రాము, పుల్లారావు, పెద్దన, ప్రసాద్ పాల్గొన్నారు.





'విశ్వసాయి' విజయదుందుభి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశ్వసాయి కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్ర మంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు జీ చరిత, సీహెచ్ సాయి రూపేష్, ఎస్ విజయ రాముడు, జీ లిఖితలు 465 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో 440 మార్కులకు ఓ శ్రావ్యా రెడ్డి, షేక్ సమీర్ 435 మార్కులు, షేక్ రిజ్వాన్, ఎం లాలస 434 మార్కులు సాధించారని తెలి పారు. ఎంఈసీ విభాగంలో 500 మార్కులకు షణ్ముఖ్ లోకజిత్ 477 మార్కులు సొంతం చేసుకున్నాడన్నారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో వెయ్యి మార్కులకు ఈ వెంకటలక్ష్మి, జీ మధుసూదన్ 985 మార్కులు, ఎం వేదాంత కుమార్ 984, బీ లోకేష్ 983 మార్కులు సాధించారని చెప్పారు. బైపీసీలో వీ భాషిత 990 మార్కులు, డీ అష్మిత 987, ఎం యశ్వంత్ కుమార్, వై గురు చంద్రిక 986 మార్కులు సాధించారన్నారు. ఎంఈసీ విభాగంలో ఎండీ గుఫ్రాన్ 979 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఛైర్మన్‌తో పాటు వైస్ ఛైర్మన్ జీ కృష్ణమోహన్, ఛైర్‌పర్సన్ రుక్మిణి, కళాశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న సిబ్బంది

ఇంటర్మీడియట్ ఫలితాల్లో కృష్ణచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కృష్ణారెడ్డి తెలిపారు. నగరంలోని కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో బీ తేజస్వి, సీహెచ్ తన్విరెడ్డి, సుధా లాస్య 464 మార్కులు, వీవీ రుద్రాక్ష 463, యజ్ఞశ్రీ 462 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎం స్రవంతి 432, ఎంఈసీలో బీ లోకేశ్వరి 480 మార్కులు, సీఈసీలో ఎం సాయి మేఘన 483 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్‌కే ఖాదర్ మస్తాన్ 989, సనాపాతిమా 987, సుమనస్విని 985, పీవీ సాయిసుహాన్ 984, స్నేహ పల్లవి 982, పీ నిఖిల, ధరణీష్, ఫర్దీన్ 981 మార్కులు సాధించారన్నారు. మొత్తంగా జూనియర్ ఎంపీసీలో 22 మంది 460 మార్కులకుపైన, 71 మంది 450 మార్కులకుపైన సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో 15 మంది 980 మార్కులకుపైన, 49 మంది విద్యార్థులు 970 మార్కులకుపైన సాధించారన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ శిరీష్ బాబు, అకడమిక్ డీన్ రామ్‌గోపాల్‌రెడ్డి, అడ్మిన్ డీన్ రమేష్, డిగ్రీ కళాశాల అడ్మిన్ డీన్ రామాంజనేయరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

డీకేడబ్ల్యూ విద్యార్థినుల విజయం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో నెల్లూరులోని డీకే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులు అకుంఠిత దీక్షతో సాధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎస్‌కే ఆయేషా సీనియర్ కంప్యూటర్ సైన్స్ కోర్సులో వెయ్యికి 964 మార్కులు, జూనియర్ కంప్యూటర్ సైన్స్ కోర్సులో బీ శ్రీజ 500కు 480 మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జీ విజయలక్ష్మి వెయ్యికి 949 మార్కులు, జూనియర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో వై సంగీత 470కు 440 మార్కులు సాధించి కళాశాలలో అగ్రస్థానంలో నిలిచారు. వారిని ప్రిన్సిపాల్, ఆర్ఐవో డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు.



ఎస్‌కే ఆయేషా



శ్రీజ



విజయలక్ష్మి



సంగీత

వర్ధన్‌రెడ్డి కళాశాల విద్యార్థుల సత్తా

ఇంటర్ ఫలితాల్లో వర్ధన్‌రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారని కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సీహెచ్ హంసిని 988, ఏ జ్యోత్స్న ప్రియ, ఏ మహిధర్‌రెడ్డిలు 984, సీహెచ్ కుసుమ ప్రియ 981, వీ తీక్షణ 980 మార్కులు, బైపీసీలో టీ ఉల్లాసిని 979 మార్కులు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కే సుకృత 464, బీ లావణ్య 461, జీ అశ్విని, సీహెచ్ కౌషిక్ 458, ఏ శ్రీహర్ష 457 మార్కులు సాధించారని చెప్పారు.

అంబేడ్కర్ గురుకుల విద్యార్థినికి 982 మార్కులు

నెల్లూరు (వీఆర్సీ), ఏప్రిల్ 12 : సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కన్వీనర్ టీ హేమలత పేర్కొన్నారు. కొత్తకోడూరు గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థిని జీ శరణ్య ప్రియ 1000 మార్కులకుగాను 982 మార్కులు సాధించి రాష్ట్రంలోని గురుకుల కళాశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లాలోని గురుకులాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 469 మంది హాజరుకాగా 442 మంది ఉత్తీర్ణులయ్యారని, ప్రథమ సంవత్సర పరీక్షల్లోనూ 89.85 శాతం ఉత్తర్ణీత సాధించినట్లు వివరించారు.

కడనూతల చెరువులో విష ప్రయోగం!

• మృతి చెందుతున్న రొయ్యలు, చేపలు



చెరువు గట్టుకు చేరిన రొయ్యలు, చేప

బిట్రగుంట, ఏప్రిల్ 12: బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతల చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విషప్రయోగం చేయడంతో రొయ్యలు, చేపలు చనిపోయి చెరువు గట్టుకు కొట్టుకువస్తున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం సొసైటీ అధ్యక్షుడు పీ.గిరిరాంబాబు, మాజీ అధ్యక్షుడు ఏ.సూర్యనారాయణ మాట్లాడుతూ ఇది గుర్తుతెలియని వ్యక్తులు కక్షపూరితంగా చేసిన పని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో 2023 ఆగస్టు 10వ తేదీన రూ.7లక్షల వెచ్చించి 15 లక్షల చేప పిల్లలను, అక్టోబరులో రూ.4.80 లక్షలు వెచ్చించి 10 లక్షల రొయ్య పిల్లలను చెరువులో వదిలామని తెలిపారు. ఇటీవల చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు రొయ్యలు, చేపల చోరీకి ప్రయత్నించగా వలలను స్వాధీనం చేసుకున్నామన్నారు. గతంలో కూడా దొంగతనానికి పాల్పడిన వారి వలలు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించామన్నారు. చేపలు, రొయ్యల దొంగల చర్యలను అడ్డుకోవడంతో వారే కక్షకట్టి చెరువులో విషప్రయోగం చేసి ఉండవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు చనిపోయిన రొయ్యలు, చేపల ఖరీదు దాదాపు రూ.5 లక్షలకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయమై సొసైటీ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. వారి వెంట సొసైటీ కార్యదర్శి డీ.వెంకయ్య, సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నారాయణ తదితరులు ఉన్నారు.

స్కానింగ్ కేంద్రాల తనిఖీకి 15 బృందాలు

• లింగ నిర్ధారణ చేస్తే చర్యలు తప్పవు : డీఎంహెచ్‌వో



అధికారులతో సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 12 : జిల్లాలో విస్తృత స్థాయిలో స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసేందుకు 15 బృందాలను ప్రత్యేకంగా నియమించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య వెల్లడించారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో పీసీపీఎన్‌డీటీ జిల్లా సలహా మండలి సమావేశం జరిగింది. స్కానింగ్ కేంద్రాలు చట్టాలను ఉల్లంఘిస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాము చేపడుతున్న తనిఖీల్లో ఎలాంటి లోపాలు ఉన్నా చర్యలు తీసుకుంటామన్నారు. సరోగసికి సంబంధించి పాటించవలసిన విధివిధానాలపై జిల్లా మెడికల్ బోర్డు పలు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ గీతాలక్ష్మి, డాక్టర్ రామకిశోర్, డాక్టర్ కిరణ్, డెమో శ్రీనివాసులు, డిప్యూటీ డెమో కనకరత్నం, కవితారెడ్డి, ఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

మరోసారి మోదీ వస్తే అరాచకమే

• కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు



మాట్లాడుతున్న కొప్పుల రాజు

నెల్లూరు (వైద్యం) , ఏప్రిల్ 12 : దేశంలో మరోమారు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వస్తే ఇక అరాచకమేనని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యుడు, ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు విమర్శించారు. నెల్లూరు లోని ఇందిరా భవన్‌లో శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డితో కలిసి మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతపరమైన విద్వేషాలు రెచ్చగొడుతూ, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికా రంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా మేనిఫెస్టోను రూపొందించినట్లు చెప్పారు. చదువుకున్న యువతకు రూ.లక్ష వేతనం, ప్రతి మహిళకు ఏడాదికి రూ.లక్ష వచ్చేటట్లు చేస్తామని ప్రకటించారు. రైతులకు ఋణమాఫీ చేస్తామని, ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు రూ. 400 ఇస్తామని తెలిపారు. దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ, టీడీపీ రెండు పార్టీలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని, కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ పార్టీ అభ్యర్థి ఫయాజ్, ఏటూరి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో అట్టహాసంగా 'సత్యా' గృహోపకరణాల షోరూం ప్రారంభం





పాస్టర్ ప్రార్థనతో సత్యా షోరూంను ప్రారంభిస్తున్న దృశ్యం, కొత్త ఖాతా పుస్తకం ప్రారంభించిన ఎండీ జాన్సన్ సత్యా

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 12 : నగరంలో అతిపెద్ద గృహోపకరణాల విక్రయ సంస్థ సత్యా షోరూం శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. కేవీఆర్ పెట్రోలు బంకు సెంటర్‌లో ఈ షోరూంను పాస్టర్ ప్రార్థనలతో ప్రారంభించారు. సత్యా ఎండీ జాన్సన్ సత్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 200 షోరూంలను ఏర్పాటు చేయడమే తమ లక్ష్యంగా చెప్పుకొచ్చారు. 14వ బ్రాంచీగా నెల్లూరులో ప్రారంభించామని అన్నారు. తమ వద్ద అన్ని బ్రాండ్ల ఏసీలు, ఫ్రిజ్‌లు, టీవీలు, వాషింగ్ మెషీన్లు, మొబైళ్లు, కుక్కర్లు, స్టౌలు ఇలా అన్ని రకాల గృహోపకరణాలు చిన్నస్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు లభిస్తాయని తెలిపారు. తమ షోరూంలో కొనుగోలు చేసిన వారికి సంతోషం కలిగించేలా ఆఫర్లు ఇస్తున్నామని అన్నారు. ప్రారంభం తొలిరోజు రూ.20 వేలకు కొనుగోలు చేసిన వారికి బంగారు కాయిన్ ఉచితంగా ఇచ్చామన్నారు. తమ వద్ద ఆన్‌లైన్ ధరల కంటే తక్కువగా గృహోపకరణాలు లభిస్తాయని చెప్పారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రారంభించిన అన్ని సత్యా షోరూంలలో వినియోగదారుల ఆదరాభిమానాలు పొందినట్లు చెప్పారు. నాణ్యత గల వస్తువులను తక్కువ ధరలకు విక్రయించడమే తమ లక్ష్యం అన్నారు. నెల్లూరు ప్రజలంతా తరలివచ్చి సత్యా గృహోపకరణాల షోరూంను ఆదరించా లని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీఎం సెంథిల్ కుమార్, డీజీఎం ఆనంద కుమార్, ఏరియా మేనేజర్ ఉదయ్‌కుమార్, నగర ప్రముఖులు, అన్ని బ్రాండ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సోమశిలలో 8.754 టీఎంసీల నీటి నిల్వ

అనంతసాగరం, ఏప్రిల్ 12: సోమశిల పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా శుక్రవారానికి నాటికి ప్రాజెక్టులో 8.754 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ ఉత్తర కాలువకు 320, డెల్టాకు 300, దక్షిణ కాలువకు 50 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.



ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

కలువాయి, ఏప్రిల్ 12: స్థానిక శివసాయి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థి కె.కవిత 975 మార్కులు సాధించి కలువాయి, చేజర్ల, పొదలకూరు, రాపూరు, అనంతసాగరం మండలాల పరిధిలో మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీ.నరేంద్రకుమార్ తెలిపారు. అదే విధంగా మొదటి సంవత్సర ఫలితాలో పి.గ్రీష్మ 470మార్కులకు 430 మార్కులు సాధించినట్లు వివరించారు. అలాగే కలువాయి జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో ఈ ఏడాది సీనియర్ ఇంటర్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్బాస్‌అలీ తెలిపారు. మల్లిశెట్టి కీర్తన 922 మార్కులు సాధించినట్లు వివరించారు. కీర్తనను అధ్యాపకులు అభినందించారు.

సంగం: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 96శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియరల్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో 82మందిలో 79మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో తనూజ అనే విద్యార్థినీ 974మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఎంపీసీ గ్రూపులో అర్చన అనే విద్యార్థిని 909మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, జూనియర్ ఇంటర్‌లో 75మంది విద్యార్థినులకు 68 మంది ఉత్తీర్ణతతో 91శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో స్పందన అనే విద్యార్థిని 426 మార్కులతో ప్రథమస్థానంలో నిలవగా ఎంపీసీలో ఎం తనూజ 406 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు.

సీతారామపురం: శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సీతారామపురం మోడల్ స్కూల్ విద్యార్థులు మండలస్థాయిలో ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపల్ ఎస్.ఎం.రహమాన్ తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో 23మందిలో 18 మంది, జూనియర్ ఇంటర్‌లో 40 మందికి గాను 20 మంది ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో కలివెల దిజ్విత 974 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం, సీనియర్ ఎంపీసీ విభాగంలో 946 మార్కులతో సింగల జస్వంత్ నిలిచారని తెలిపారు. జూనియర్ బైపీసీలో 411 మార్కులతో ఒడ్డిపల్లి నిరోష మండల స్థాయిలో ప్రథమ స్థానం, జూనియర్ ఎంపీసీలో నేలటూరి ఎలిజిబెత్ 370 మార్కులు, జూనియర్ సీఈసీ నందు నాలి నాగశాలిని 372 మార్కులు సాధించారు. మండల స్థాయిలో ఆదర్శపాఠశాలను అగ్రగామిగా నిలిపేందుకు కారకులైన పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఉదయగిరి రూరల్: స్థానిక అల్తూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 79.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కిరణ్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 139మంది విద్యార్థులు పరీక్ష రాయగా 91, ద్వితీయ సంవత్సరంలో 107 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 105 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు.

వింజమూరు: ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో మండల ప్రథమ స్థానంలో నిలిచారు. 1000మార్కుల్లో బీ.యువరాజ్ 886 మార్కులు సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో నేతాజీ వికాస్ కళాశాల విద్యార్థి జశ్వంత్ 470 మార్కులకు 460 మార్కులు సాధించాడు. అలాగే జూనియర్ బైపీసీ విభాగంలో మండల ప్రథమస్థానాన్ని షేక్ మహమ్మద్ ఆసిఫ్ 440 మార్కులకు 431 మార్కులు సాధించాడు. ఈ ఫలితాలపై కళాశాల యాజమాన్యం మద్దూరి గోపాల్‌రెడ్డి, నేతాజీ రత్నంలు హర్షం చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, డీఎస్పీ

ఏఎస్ పేట, ఏప్రిల్ 12: ఏఎస్ పేటలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ మధులత, డీఎస్పీ కోటారెడ్డిలు పరిశీలించారు. త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కోడ్ నిబంధనలు అనుసరించి పరిశీలన చేశామని, ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వియోగించుకొనేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంగం సీఐ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

సంగం, ఏప్రిల్ 12: సంగమేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ ఏఈ బీవీ కృష్ణ, లక్ష్మీప్రసన్న దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇరిగేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది షేక్ గౌస్‌భాష, ఖాదర్‌భాషా, మొహిద్దీన్, శీనయ్య, ప్రదీప్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో రూ. 1.48 లక్షల పట్టివేత

సంగం, ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టులో శుక్రవారం రూ.1.48 లక్షలు పట్టుబడ్డాయి. వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా నెల్లూరు నుంచి పొదలకూరు మండలం విరువూరు వైపు వెళ్తున్న కారులో రూ.1.48 లక్షల నగదు ఉన్నట్లు తెలిపారు. బాధితుడు అందుకు సంబంధించిన ఆధారాలు చూపించకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ నాగార్జునరెడ్డి చెప్పారు.

టీడీపీ ఇంటింటా ప్రచారం

వింజమూరు, ఏప్రిల్ 12: నందిగుంటలో టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి పార్టీ ప్రవే శపెట్టే సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథ్‌రెడ్డి, నాయ కులు గురజాల వెంకటరమణయ్య, చల్లా వెంకటేశ్వర్లు, వెంగయ్య, మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వర్లు, జయంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో..

ఉదయగిరి రూరల్: ఈ ఎన్నికల్లో నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం వైసీపీ నాయకులు వెంకట్రావుపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబులరెడ్డి, నాయకులు శ్రీనివాసులరెడ్డి, వెంకటమ్మ, చినబాలిరెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

అక్రమ మోటార్లు బిగిస్తే చర్యలు

ఉదయగిరి, ఏప్రిల్ 12: పట్టణంలో కొళాయిలకు అక్రమ మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవని ఈవోపీఆర్డీ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి కరీముల్లాలు శుక్రవారం తెలిపారు. అక్రమ మోటార్లను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అలాగే స్థానిక మంగళికట్ట, ఎస్టీ కాలనీల్లో ఏర్పడిన తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టర్ ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టామన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



నీటి సమస్యపై అధికారులతో చర్చిస్తున్న ఈఈ తిరుమలకుమార్

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 12: మేజర్ పంచాయతీ అయిన ఉదయగిరిలో మంగళగిరి, ఎస్టీ కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటు న్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలకుమార్, డీఈ లక్ష్మణ్ నాయక్‌లు తెలిపారు. శుక్రవారం ఆయా కాలనీలను అధికారులతో వారు పరిశీలించారు. పంచాయతీ ద్వారా నీటి సరఫరా చేసే పైపులైన్ బ్లాక్ కావడంతో తాగునీటి సమస్య వచ్చిందన్నారు. రెండు రోజుల్లో పైపులైన్‌లకు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకొంటామన్నారు. అప్పటివరకు ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని పంచాయతీ అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్డీ మల్లికార్జున, ఏఈలు రవీంద్రనాథ్, హరిత, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా పాల్గొన్నారు.

దక్షిణ కాలువపై వంతెన నిర్మాణానికి కృషి

● వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కురుగొండ్ల

కలువాయి, ఏప్రిల్ 12: మాదన్నగారిపల్లె ఎస్టీ కాలనీ సమీపంలోని సోమశిల దక్షిణ కాలువపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామస్థులకు వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ తరుపున మాదన్నగారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దక్షిణ కాలువ అవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పకుండా చేయిస్తానని ఆయన వారికి చెప్పారు. ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమ కుమార్తెను గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను కురుగొండ్ల వివరించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.4వేలు పింఛను ఇళ్లకు పంపిస్తామని తెలిపారు. గతంలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో చేసిన పనులు ఒకటి కూడా కనిపించడం లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడును సీఎం చేసుకోవాలని అన్నారు. ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాని అభ్యర్థించారు. మాదన్నగారిపల్లెలో కురుగొండ్లకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు జీ.వెంకటేశ్వర్లు నాయుడు పలు గ్రామాల టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మండలస్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశం



కార్యకర్తలతో మాట్లాడుతున్న నాయకులు

సీతారామపురం, ఏప్రిల్ 12: పోకలవారిపల్లిలో శుక్రవారం మండలస్థాయి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సీనియర్ నాయకులు చింతల శ్రీనివాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో కాకర్ల సునీల్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సునీల్ మాట్లాడారు. మండలంలోని ప్రతి కార్యకర్త ఈ ఎన్నికలను బాధ్యతగా తీసుకొని గడపగడపకు మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించాలన్నారు. మండలస్థాయి నాయకులు గ్రామస్థాయిలో ఉన్న నాయకులు, పార్టీ కార్యకర్తలని కలుపుకొని ఎలాంటి అభిప్రాయభేదాలు లేకుండా పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తని కాకర్ల సురేష్ గుర్తుపె ట్టుకుంటారని వాళ్లకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో నియో జకవర్గంలోని మండల టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను అధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు చింతల శ్రీను మాట్లాడారు. మండ లంలో గతంలో కంటే ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం పట్ల కాకర్ల సురేష్ నాయకత్వం పట్ల నమ్మకం పెరిగిందని, గతంలో శాసనసభ్యులుగా పని చేసిన వారి కంటే మెరుగ్గా పనిచేసి నియోజ కవర్గాన్ని, అదే విధంగా మెట్ట ప్రాంతమైన మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాకర్ల సురేష్‌ను కార్య కర్త లందరరూ సమిష్టిగా పనిచేసి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంగ శెట్టి వెంకటయ్య, సీతారామపురం సర్పంచ్ భాగ్యకుమారి, ఎంపీ టీసీ మ్మిశెట్టి వెంకట సుబ్బమ్మ, జనసేన ఉదయగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి బోగినేని కాశిరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి జామవా, చెన్నకేశవులు, అబ్రహం, జన సేన మం డల కన్వీనర్ పాలిశెట్టి శ్రీను, మనోజ్ బాబు, ఇజ్రాయిల్, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ పాల్గొనారు.

వైసీపీ నుంచి టీడీపీలో భారీగా చేరికలు

సంగం, ఏప్రిల్ 12: మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, యువకులు శుక్రవారం భారీగా టీడీపీలో చేరారు. జండాదిబ్బ ముస్లిం కాలనీకి చెందిన షేక్ చాన్‌బాషా, ఎస్టీ బాబు, షేక్ మౌలాలి, నెల్లూరు కోటేశ్వరరావు, మర్రిపాటి రాగయ్య, కత్తులు వెంకటయ్య, నెల్లూరు కళ్యాణ్, నెల్లూరు తిరుమలేష్, చక్రం రాజశేఖర్, షేక్ రంతుల్లా, షేక్ హనీఫ్, షేక్ కరీముల్లా ఉన్నారు. ఎస్టీ కాలనీకి చెందిన మల్లిక శీనయ్య, ఏలూరు మస్తానయ్య, ఏలూరు మణి, దువ్వూరు కాలనీకి చెందిన అత్తిపాటి మరళి, నెల్లూరు హనుమంతు, తాండ్ర మురళి, నెల్లూరు రాంబాబు, హరిజనవాడకు చెందిన కాలేటి ధనంజయ్య, కారుటి హేమకృష్ణ, నాయీ బ్రాహ్మణ కాలనీకి చెందిన వరికుంట్ల నారాయణ, అరవపాళెంకు చెందిన కరకంబాకు హజరత్, నెల్లూరు తిరుమల తదితరులు వైసీపీని వీడి టీడీపీ పార్టీలో చేరారు. వీరికి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచు ఆనం ప్రసాద్‌రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

బందోబస్తు నిర్వహణపై సమీక్ష



సీఐ, ఎస్ఐలతో సమీక్షిస్తున్న ఆర్వో

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ కలిగిరి సీఐ ఫిరోజ్, ఉదయగిరి ఎస్ఐ ఇంద్రసేనారెడ్డిలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు వేసే సమయంలో బందోబస్తు, బ్యారికేడ్స్ ఏర్పాట్లపై చ ర్చించారు. అలాగే ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్ వద్ద నిర్వహించాల్సిన బందోబస్తుపై తగు సూ చనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో నెహ్రూబాబు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పీవో, ఏపీవోలకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంఈవో మస్తాన్‌వలి

ఉదయగిరి రూరల్: ఎన్నికల దృష్ట్యా పోలింగ్ జరిగే ప్రతి పాఠశాల గదిలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎంఈవో-1 షేక్ మస్తాన్‌వలి సూచించారు. శుక్రవారం గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, తాగునీరు సౌకర్యంతో పాటు తలుపులు, కిటికీలకు ఏ విధమైన మరమ్మతులు ఉన్నా తక్షణమే చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా పాఠశాలలో ప్రతిరోజూ మూడుసార్లు తప్పనిసరిగా వాటర్‌బెల్ కొట్టాలన్నారు. అనంతరం నాడు-నేడు పథకం కింద జరుగుతున్న మరుగుదొడ్లు, ఇతరత్రా పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాలంటీనాజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15 వరకే ఓటు హక్కు నమోదుకు అవకాశం

వలేటివారిపాలెం : ఓటు హక్కు లేనివారు ఈ నెల 15వ తేదీలోగా ఓటు నమోదు చేసుకొనే అవకాశం ఉంది. ఈ నెల 25న తుది జాబితా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. మండలంలో ఫిబ్రవరి 8 నాటికి 33,118 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగా ఎన్ని ఓట్లు పెరగనున్నాయో తుది జాబితాలో తేలనుంది.

వైసీపీ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

● టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, ఏప్రిల్ 12: కందుకూరు నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్‌యాదవ్‌లకు లేదని టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రామాయపట్నం పోర్టు కార్యకలాపాలు, ఆప్రాంత సంపదను దోచుకోవటం కోసం కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో చేర్పించి ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన విజయసాయిరెడ్డి ఏ మొహం పెట్టుకుని వచ్చి నియోజకవర్గంలో ఓటు అడుగుతున్నాడని ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి రామాయపట్నం పోర్టు, ఇండోసోల్ కంపెనీల ద్వారా ఆ చుట్టుపక్కల సంపదను దోచుకోవడంతో పాటు, రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకే కందుకూరును నెల్లూరు జిల్లాలో పట్టుబట్టి చేర్పించాడన్నారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలను ఓటు అడగటం సిగ్గుచేటన్నారు. రామాయపట్నం పోర్టు పనుల భూమిపూజ కోసం వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్‌లపై ఉందన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని నాన్ లోకల్ అని ప్రచారం చేసి నెగ్గిన వైసీపీ నేతలు ఇప్పుడు ప్రజలకు ఏమి చెబుతారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం వ్యక్తిగత కారణాలతోనే కార్యక్రమాలలో పాల్గొనటం లేదు తప్ప తనతో ఎలాంటి సమస్యలు లేవని ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, సలాం, ముచ్చు శ్రీను, ఎస్ వెంకటకృష్ణ పాల్గొన్నారు.

మార్పు కోసమే పోటీ : పసుపులేటి



మాట్లాడుతున్న పసుపులేటి సుగుణమ్మ

కావలిటౌన్, ఏప్రిల్ 12: రాజకీయాల పట్ల ప్రజల ఆలోచన విధానంలో మార్పు కోసమే తాను కావలిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్నానని పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జేబీ కళాశాలలో మార్నింగ్ వాక్‌లో ఆయన వాకర్స్‌తో మమేకమయ్యారు. రాజకీయాలకు, పార్టీలకు, గెలుపోటములకు అతీతంగా సుధాకర్ ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయల సొంత నిధులతో చేస్తున్న అభివృద్ధి సమాజంలో మార్పు కోసం దోహదపడుతుందని వాకర్స్ అభినందించారు. సుధాకర్ మాట్లాడుతూ రాజకీయాలు వ్యాపారంగా మారాయని, 100 కోట్లు ఖర్చుపెట్టి 500 కోట్లు దోచుకుంటున్నారన్నారు. ప్రజలకు అన్ని తెలిసి మౌనంగా ఉండడం ప్రమాదమని, వారిని చైతన్యవంతులుగా చేసి వారిలో మార్పు తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. ఎన్నికలంటే మద్యం, చిల్లర డబ్బులతో బడానేతలు ప్రజలను బానిసలుగా మార్చి పబ్బం గడుపుకుంటున్నారన్నారు.

● **ఎదుర్కొనే దమ్ములేకే ఆరోపణలు : సుగుణమ్మ**

తన భర్త పసుపులేటి సుధాకర్ చివరి వరకు పోటీలో ఉండరని చేస్తున్న ప్రచారం బూటకమని, కేవలం తమకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఎదుర్కొనే దమ్ములేకే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పసుపులేటి సుగుణమ్మ పేర్కొన్నారు. 4వారులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి పసుపులేటి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రతులను పంపిణీ చేశారు. తాము పదవుల కోసం పోటీ చేయడంలేదని, ప్రజల ఆకాంక్ష మేరకే పోటీ చేస్తున్నామని ప్రజా స్పందన చూస్తుంటే గెలిచి తీరుతామన్న ధీమా కలుగుతుందన్నారు. సీనియర్ కాపు నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జూపూడి వ్యాఖ్యలు అర్థరహితం

లింగసముద్రం, ఏప్రిల్ 12 : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత జూపూడి ప్రభాకర్ రావు వ్యాఖ్యలు అర్థ రహితమని టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. చంద్రబాబు ఈ వయస్సులో కూడా రాష్ట్ర ప్రజానికం కోసం ఎంతో శ్రమిస్తున్నారని, అలాంటిది ఆయన వయస్సు గురించి మాట్లాడే అర్హత జూపూడికి లేదని నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగుళూరి చినకొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి మునలయ్య, ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్‌లు ఖండించారు. 2014లో టీడీపీలో చేరిన నీకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెడితే ఎంత అవినీతికి పాల్పడ్డావో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అల్లూరు, ఏప్రిల్ 12 : మండలంలోని అల్లూరు పట్టణం, నార్తుమోపూరు, బీరంగుంట, నార్తుఆములూరు, బట్రకాగొల్లు, గ్రద్దగుంట గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్ షరీఫ్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉలవపాడు : మండలంలోని 6 సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ల మెయింటెనెన్స్ కొరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, మండల ప్రజలు గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో కావలి విద్యార్థుల ప్రతిభ







శ్రీ శ్రీనివాస కళాశాల విద్యార్థులను, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులను, శ్రీ వశిష్ఠ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యాలు

కావలిటౌన్, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాలలో కావలిలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్‌కే ఆఫ్తాబ్ అహ్మద్ 988 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచాడు. పూర్ణసన్ని సాయి 981 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్‌కే సకియా కౌసర్ 966, నాగసాయి 953, సీఈసీలో ఎండీ అర్షియా 867 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో జస్వంత్ 464, బైపీసీలో బాలాజీ 431, సీఈసీలో పూజిత 459 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ లుకోదర్, యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

● శ్రీశ్రీనివాస కళాశాల విద్యార్థులు ఫస్ట్ ఇయర్ సీఈసీలో భావన 478 మార్కులతో టౌన్‌ఫస్ట్‌గా నిలిచారు. ఎంపీసీలో పీ స్నేహ, బీ లోకేష్‌లకు 464 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ సీఈసీలో మక్కే అనూజ 895 మార్కులతో టౌన్‌ఫస్ట్‌గా నలిచింది. ఎంపీసీలో పెరుగు సౌమ్య 985, వీ సమిత 984 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ బట్టేపాటి అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మాలకొండారెడ్డి, డైరెక్టర్లు రమణారెడ్డి ఎం మాలకొండయ్య, శ్రీనివాసులు రెడ్డి, కె కోటేశ్వరరావులు అభినందించారు.

● శ్రీవశిష్ఠ కళాశాల జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో సంజనా 465, చందుప్రియ 464, బైపీసీలో అక్షితవర్ష 433, సీఈసీలో సాయిమృధుల 465, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో హర్షిత్‌కుమార్ 987, మహితాశ్రీ 986, బైపీసీలో తేజశ్వని 971, సీఈసీలో లక్ష్మి 845 మార్కులు సాధించారు. కరస్పాండెంట్ సురేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ అల్తాఫ్ విద్యార్థులను అభినందించారు.

పెదపవని గురుకులంలో 100 శాతం ఉత్తీర్ణత



కీర్తి (974)

లింగసముద్రం : మండలంలోని పెదపవనిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 74 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. వారిలో 64 మంది ఏ గ్రేడ్, 9 మంది బీ గ్రేడ్, ఒక్కరు సీ గ్రేడ్‌లో పాసయ్యారు. ఎంపీసీలో డీ కీర్తి 974 మార్కులు, బైపీసీలో పీ హేమ 951 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 78 మంది పరీక్షలు రాయగా, 71 మంది పాసై 91 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ కె హేమలత, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

వలేటివారిపాలెం : మండలంలోని చుండి మోడల్‌స్కూల్‌లో జూనియర్ ఇంటర్‌లో 69.4 శాతం, ద్వితీయ సంవత్సరంలో 61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో మల్లికార్జునరావు తెలిపారు.

కలిగిరి : కలిగిరి కేజీబీవీలో ప్రథమ సంవత్సరంలో 83 శాతం, ద్వితీయ సంవత్సరంలో 73 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కేతు సుప్రియ తెలిపారు. వారిని ఆమె అభినందించారు.

చిట్రగుంట : బోగోలు మండల కప్పరాళ్లతిప్పలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణత సాధజంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు.

కొండాపురం : స్థానిక ఆదర్శ పాఠశాలలో జూనియర్ ఇంటర్‌లో 51 శాతం, ద్వితీయ సంవత్సరంలో 67 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 43 శాతం, ద్వితీయ సంవత్సరం 83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

అంకమ్మ ఆలయానికి విరాళం

కందుకూరు, ఏప్రిల్ 12 : కందుకూరు గ్రామదేవత అంకమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి వైసీపీ అభ్యర్థులు విజయసాయిరెడ్డి, బుర్రా మధుసూదన్ యాదవ్‌లు శుక్రవారం విరాళాలు అందించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి సమక్షంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి బంగారు కిరీటం కోసం విజయసాయిరెడ్డి రూ.40 లక్షలు, అనివేటి మండపం నిర్మాణం కోసం బుర్రా మధుసూదన్ యాదవ్ రూ.25 లక్షలు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.

టీడీపీ నేతల ముమ్మర ప్రచారం

కొండాపురం, ఏప్రిల్ 12: మండలంలోని గుడవల్లూరు పంచాయతీలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్మిలి రాంబాబు ఆధ్వర్యంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు దాసరి అశోక్, పోలినేని చంద్రబాబునాయుడులు శుక్రవారం కాకర్ల, వేమిరెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే గానుగపెంట పంచాయతీ ఆదిమూర్తిపురంలో జాగర్లమూడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ నాయకులు పోలినేని రమేష్, నర్రా శివన్నారాయణ, బీ.మాచెర్ల, వీ.మణికుమార్, పీ.వెంకటనరసింహం, కామేపల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నగర్‌లో ఇంటింటి...

ఉలవపాడు : టీడీపీ, బీజేపీ, జనసేన ఉ మ్మడి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులకు మద్దతుగా ఉలవపాడులోని కృష్ణానగర్‌లో శుక్రవారం టీడీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచగల్లు సుబ్బారావు, సుదర్శి శ్రీనివాసులు, వెంకట్రావు, ఎస్‌కే బాబు, మాల్యాద్రి, రమేష్, ఏ శ్రీను, రవి, రజిని పాల్గొన్నారు.

వైసీపీకి ఓటు వేసి మరోసారి మోసపోవద్దు : కావ్య

కావలి, ఏప్రిల్ 12 : పదేళ్ల కావలి ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజలకు ఎలాంటి మేలు చేయకుండా సహజవనరులు, ప్రభుత్వ ఆస్తులు దోచుకుని దాచుకుంటున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని నమ్మి మరొకసారి వైసీపీకి ఓటు వేసి మోసపోవద్దని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని 38వ వార్డు వైకుంఠపురంలో శుక్రవారం ఆయన స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అందచేసే పథకాల గురించి వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు టీడీపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.

టీడీపీలోకి వలసలు : పట్టణంలోని 33వవార్డు నుంచి సాదు శ్రీధర్, చేబ్రోలు సతీష్, రామిశెట్టి భువనేశ్వర్, సాదు అశోక్, మచ్చు వివేక్, గ్రీష్మంత్, రామకృష్ణ, నవీన్‌లు, 17వ వార్డులో పులిమి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు, పాతూరు నుంచి వైసీపీ ముఖ్యనేతలు ఖాదర్ బాబా, అరవ తులసా రాంబాబు, 27వ వార్డు నుంచి కలికి గిరీష్‌రెడ్డి, శివప్రియ, గాదంశెట్టి రాజేంద్ర, 35వ వార్డు నుంచి షేక్ బీబీజాన్, మస్తాన్‌బీ, షర్మున్, హమీదా, ముంతాజ్, ఫజల్, మునీఫ్, వంశీక్రిష్ణ, 36వ వార్డులో కాలేషా, తిరుపతమ్మ, రమణమ్మ, జిలానీ, మస్తాన్ వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. వీరికి కావ్య కండువాలు వేసి ఆహ్వానించారు.

తాళ్లూరులో టీడీపీ నేతల ప్రచారం

చిట్రగుంట : బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీలో శుక్రవారం టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దగుమాటి(కావ్య) క్రిష్ణారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగుమాటి వేణుగోపాల్‌రెడ్డి, అమ్మిరిశెట్టి శ్రీనివాసులు, లకాకుల మాధవరావు, దొడ్ల అంజయ్యయాదవ్, సుబ్బారావు, మాల్యాద్రి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

● దగదర్తిలో కావలి నియోజకవర్గ నేత మాలేపాటి సుబ్బానాయుడు స్థానిక నేతలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి(కావ్య) క్రిష్ణారెడ్డి గెలిపించుకోవాలని కోరారు.

అల్లూరులో...

అల్లూరు : అల్లూరు పట్టణ పరిధిలోని పేటసత్రం, జిట్టేడు తోపులలో శుక్రవారం రాత్రి టీడీపీ కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అల్లుడు వాకాటి బినీత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మేనల్లుడు ఎ.చందన్‌రెడ్డిలతో కలసి టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ ప్రచారం నిర్వహించారు. బుల్లా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులు రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, వేగూరు శ్రీనివాసులు, రాచూరు శ్రీనివాసులు, గోళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

నియోజకవర్గంలో శాంతిని నెలకొల్పుతా

● టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి ● ప్రజలకు ఉచితంగా ఇసుక ● ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి దంపతులు

విడవలూరు, ఏప్రిల్ 12: నియోజకవర్గంలో శాంతిని నెలకొల్పడానికి రాజకీయాల్లోకి వచ్చానని కోవూరు ఉమ్మడి శాసనసభ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వావిళ్లలో స్థానిక టీడీపీ నాయకులు ఏటూరు శ్రీహరిరెడ్డి, తాతా ప్రభాకర్, జనసేన మండలాధ్యక్షుడు శ్రీనాథ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే మాటల్లో కాదు చేతల్లో చేసి ప్రజలకు చూపుతామన్నారు. నియోజవర్గాన్ని గాలికి వదిలేసిన వైసీపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఇసుకని ఉచితంగా అందచేస్తామన్నారు. ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, తనని గెలిపించా లని ఆమె కోరారు. కాగా, విడవలూరు మండల కేంద్రంలో నూతన టీడీపీ కార్యాలయాన్ని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేశామన్నారు.



వావిళ్లలో మహిళతో మాట్లాడుతున్న వేమిరెడ్డి దంపతులు



కొడవలూరు: ప్రచారంలో మాట్లాడుతున్న ప్రశాంతి రెడ్డి

● ప్రత్యేక ఆకర్షణగా కిరాక్ ఆర్పీ

వావిళ్ల గ్రామంలో వేమిరెడ్డి దంపతులు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో జబర్దస్త్ ఫేమ్ కిరాక్ ఆర్పీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ప్రచార రథంపై వేమిరెడ్డి దంపతులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వేమిరెడ్డి దంపతులకు ఓటు వేయాలని, వైసీపీకి గుడ్‌బై చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బె జవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల శ్రీనివాసులు, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే పేదల అభివృద్ధి

కొడవలూరు: రాష్ట్రంతో పాటు పేదల అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలో కొత్తవంగల్లులో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పల్లెల్లో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నిరుపేదలకు ఇళ్ళు నిర్మిస్తామన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపుతాయన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్ర భాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ నాయకుడు కెవిఆర్ విజయ్ పర్యవేక్షించగా కోటంరెడ్డి అమ రేంద్ర రెడ్డి, చెక్కు మదన్, చెక్కు నారయ్య, కేతూ వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

● ఆరుగురు వలంటీర్లు టీడీపీలో చేరిక

మండలంలో పాత వంగల్లు పంచాయతీ పరిధిలో ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేసి తమ పార్టీలో చేరినట్లు టీడీపీ సీనియర్ నాయకుడు వడ్లమూడి నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో అరాచకాలను చూసి టీడీపీలో చేరినట్లు పేర్కొన్నారు.

● ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

ఇందుకూరు పేట : మండలంలో దేవిస్ పేట ఎస్టీ కాలనీలో ప్రశాంతి రెడ్డి కుమార్తె నీలిమారెడ్డి ప్రచారం చేశారు.. ప్రతి ఇంటికీ తిరిగి టీడీపీ కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోవు ఈ కార్యక్రమంలో చెంచుకిషోర్ యాదవ్, బీజేపీ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ, రూరల్
కోవూరు, సర్వేపల్లి

రాష్ట్ర ప్రయోజనాలకే

ఉమ్మడి పోటీ

● టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి

● నగర ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ



బ్రాహ్మణ మహిళలతో నారాయణ

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 : ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సంక్షేమం దృష్ట్యా టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని మాజీ మంత్రి, నెల్లూరు నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలి పారు. నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో శుక్రవారం హమాలీల నాయకులు, కార్మికుల ఆత్మీయ సమా వేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, అది చంద్రబాబునా యుడికే సాధ్యమన్నారు. తమ ప్రభు త్వంలో హమాలీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, భవి ష్యత్‌లో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.



ఉద్యోగ సంఘం నేతలతో మాజీ మంత్రి

● బ్రాహ్మణులకు అండగా ఉంటాం...

బ్రాహ్మణులకు తామెప్పుడూ అండగా ఉంటామని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పొం గూరు నారాయణ తెలిపారు. నగరంలోని గోమతినగర్‌లో ఉన్న క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం 46వ డివిజన్‌కు చెందిన బ్రాహ్మణ సేవా సంఘం మహిళా నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణులపై టీడీపీకి ఎప్పుడూ గౌరవ భావం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సురభి ఉమాదేవి, జయలక్ష్మి, పద్మ, భానుమతి, నిర్మల, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

● ఉద్యోగులకు అండ

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీనే అని నారాయణ తెలిపారు. గోమతినగర్‌లో ఉన్న క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఐ లక్ష్మీనారాయణ, ఏపీ ఎన్‌జీవో సంఘం మాజీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, ఏపీ సెక్రటేరియట్ సంఘం మాజీ అధ్యక్షుడు పీ గురవయ్య, మెడికల్ అండ్ హెల్త్ ఎన్‌జీవో సంఘం మాజీ అధ్యక్షుడు జీ విజడమ్ చౌదరి, అఖిలభారత పెన్షన్ సంఘం నేతలు పీ నాగరాజు, శ్రీనివాసరావు, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరుడికి రావణ సేవ



రావణవాహనంపై సంగమేశ్వరుడు

మనుబోలు, ఏప్రిల్ 12: శ్రీకామాక్షితాయి సంగమేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రావణసేవ నిర్వహించారు. స్థానిక శివాలయంలో ముందుగా పరమ శివుడికి, పార్వతీదేవికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ఉభయదాతలుగా బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, జానకి దంపతులు వ్యవహరించారు. అనంతరం రావణసేవ శుక్రవారం వరకు గ్రామంలో వైభవంగా సాగింది.



ఓటు వినియోగంపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న స్వీప్ నోడల్ అధికారి

ఓటు వినియోగంపై అవగాహన

బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 12: మండలంలోని కాళయకాగొల్లు గ్రామంలోని గిరిజన కాలనీలో శుక్రవారం స్వీప్ నోడల్ అధికారి పివి రత్నం ఆధ్వర్యంలో గిరిజనులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటు వినియోగించుకునే విధానంతోపాటు పోలింగ్‌బూత్‌ల వద్ద వసతులు, దివ్యాంగులు, నడవలేని వృద్ధులు ఓటు వేసేందుకు వీల్‌చైర్లు వసతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ మల్లేశ్వర్‌రెడ్డి, బీఎల్వో నందిని, దీప, అయోధ్య, గిరిజన కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మెరిసిన ఆణిముత్యం

పొదలకూరు, ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో స్థానిక విజ్ఞాన్ జూనియర్ కాలేజీకి చెందిన ఎస్ కార్తీక్ 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. భవిష్యత్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడం తన లక్ష్యమని కార్తీక్ తెలిపాడు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలే టాప్

మనుబోలు: మండలంలో ఈఏడాది ఇంటర్ ఫలితాల్లో బాలికలు ఉత్తమ మార్కులు సాధించారు. శుక్రవారం ప్రభుత్వం ఇంటర్ ఫలితాలు విడుదల చేసింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 55మంది పరీక్షలు రాయగా 35 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 66మంది పరీక్షలు రాయగా 56మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ప్రవల్లిక 394, బైపీసీలో జాహ్నవి 365, సీఈసీలో సాయిమస్తాన్ 339మార్కులు సాధించి టాప్‌లో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో బోలా శ్రావ్య 977 మార్కులు, బైపీసీలో ఆర్ నీలిమ 893, సీఈసీలో ఈ సుమలత 784 మార్కులు సాధించి ఉత్తమశ్రేణిలో నిలిచారు.

రూ. 2.10 లక్షల నగదు పట్టివేత



పట్టుబడిన నగదు, వ్యక్తితో పోలీసులు

మనుబోలు, ఏప్రిల్ 12: జిల్లా సరిహద్దు ప్రాంతమైన బద్దెవోలు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద శుక్రవారం తనిఖీల్లో రూ. 2.10 లక్షలు పట్టుబడినట్లు ఎస్‌ఐ అజయ్‌కుమార్ తెలిపారు. కావలి మండలం ఆముదాలదిన్నె గ్రామానికి చెందిన తాతా ప్రవీణ్ పనుల నిమిత్తం గూడూరుకు వచ్చి తిరిగి వెళుతుండగా చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేయగా ప్రవీణ్ వద్ద రూ. 2.10లక్షలు ఉండడాన్ని గుర్తించారు. తగిన లెక్కలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

నాయీ బ్రాహ్మణులు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన నాయీ బ్రాహ్మణులు

బుచ్చిరెడ్డిపాళెం: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో 30కిపైగా నాయీ బ్రాహ్మణ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారందరికీ ప్రశాంతమ్మ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూరా శ్రీనివాసులురెడ్డి, ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకరరెడ్డి, పురుషోత్తం, కౌన్సిలర్ ప్రత్యూష, బీజేపీ, జనసేన, నాయీ బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే సహించం

వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే సహించం అని టీడీపీ నేత, మాజీ పెన్నాడెల్టా చైర్మన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల నాయకులతో కలిసి టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వేమిరెడ్డి దంపతులపై నల్లపరెడ్డి రాజేంద్ర, ప్రసన్నకుమార్‌రెడ్డి చేస్తున్న సంస్కారహీన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా నీచ రాజకీయాలు చేయడం మానుకోకుంటే పరిణామం తీవ్రంగా వుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరి శివరామకృష్ణారెడ్డి, ఎంవీ శేషయ్య, బత్తల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరుస చేరికలతో టీడీపీలో జోష్

● సోమిరెడ్డి సమక్షంలో 23 కుటుంబాలు చేరిక



వెంకటాచలం: టీడీపీలో చేరిన వారితో మాజీ మంత్రి సోమిరెడ్డి

వెంకటాచలం/తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 12: మండలంలోని వైసీపీ కీలక నేతల వరుస చేరికలతో టీడీపీలో జోష్ నెలకొందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరులోని వేదాయపాళెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో మండలంలోని తిక్కవరప్పాడుకు చెందిన 13 కుటుంబాలు, రామదాసుకండ్రిగకు చెందిన 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, నాయకులు వాకా మోహన్, నరసయ్య, రమణ, తదితరులు పాల్గొన్నారు. తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు గ్రామంలో సోమిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీడీపీ, బిజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా.. ఆదరించండి

పొదలకూరు : మండలాన్ని ఎంతగానో అభివృద్ధి చేశాను.. ఎన్నికల్లో ఆదరించాలని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పార్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో ఆయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డితో కలసి ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే టీడీపీకి ఓటువేసి ఆశీర్వదిం చాలన్నారు. అనంతరం వైసీపీని వీడి టీడీపీలో చేరిన నీలి వెంకటేశ్వర్లు, సుధాకర్‌లను కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పార్లపల్లి సర్పంచు గూడూరు ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు టీడీపీ అండ : సింధురెడ్డి

వెంకటాచలం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొచ్చి బీసీలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధురెడ్డి భరోసానిచ్చారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న సోమిరెడ్డిని బీసీలందరూ గెలిపించాలని కోరారు. బీసీలను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో గుమ్మడి రాజాయాదవ్, కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. రామదాసు కండ్రిగలో సింధురెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాట్ల వెంకటసుబ్బయ్య, వాకా మోహన్, నరసయ్య, రమణ తదితరులున్నారు.

సోమిరెడ్డిపై వ్యక్తిగత విమర్శలు సరికాదు

వెంకటాచలం : ప్రజా సమస్యలపై పోరాడే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ జడ్పీటీసీ మండల వెంకటశేషయ్యకు లేదని టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, ఇడిమేపల్లి మాజీ ఎంపీటీసీ చాట్ల వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. వెంకటాచలంలోని ఆపార్టీ కార్యాలయంలో శుక్రవారం వారిద్దరూ కలిసి విలేకర్లతో మాట్లాడారు. సోమిరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని, తాము కూడా కాకాణిపై వ్యక్తిగత విమర్శలు చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో మావిళ్లపల్లి శ్రీనివాసులునాయుడు, రావూరి పద్మనాభనాయుడు, చల్లా నాగార్జున్‌రెడ్డి, నరసయ్య, వాకా మోహన్, మండల మణి, రమణ, రమేష్ తదితరులున్నారు.

బీసీలకు తెలుగుదేశం పార్టీ అండ

ఇందుకూరుపేట, ఏప్రిల్ 12: మండలంలోని గంగపట్నం గ్రామంలో శుక్రవారం బీసీ జయహో కార్యక్రమం నిర్వహించారు. మండల టీడీపీ కన్వీనర్ రావెళ్ల వీరేంద్ర చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు 50 ఏళ్లకు పింఛను అందిస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ నిధులు ఇవ్వకుండా జగన్‌రెడ్డి మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో కొండూరి సుధాకర్ రెడ్డి, మల్లికార్జున, కిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై సిబ్బందికి అవగాహన

వెంకటాచలం, ఏప్రిల్ 12 : స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సర్వేపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు ఆధ్వర్యంలో సెక్టార్ అధికారులు, ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచంద్రారావు, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్లో టీడీపీలో చేరికలు



పద్మజను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 12 : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజ, ఆమె మిత్రబృందం వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరింది. రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు గిరిధర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకు న్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ వైసీపీ అభ్యర్థి డబ్బు అహంతో వ్యవహరిస్తు న్నందునే ఆ పార్టీకి నాయకులంతా దూరమవుతు న్నారని చెప్పారు. వైసీపీ వైఫల్యాలు మరికొందరిని దూరం చేస్తున్నాయన్నారు. అనంతరం 24వ డివి జన్ నుంచి ఉడతా మల్లికార్జున్ యాదవ్ ఆయన మిత్రబృందం, మండలంలోని కొండ్లపూడి సంఘా నికి చెందిన దొండకాయల సుధాకర్, ఆమంచర్ల అరుంధతీవాడకు చెందిన బిరదవోలు పవన్‌కళ్యాణ్ బృందం, 26,28 డివిజన్లకు చెందిన సాబ్‌జాన్, పల్లిపాటి ప్రసాద్ పార్టీలో చేరారు. 20,21 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలకు జరిగే ప్రయోజనాలను వివరించారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న వినోద్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్ పేట), ఏప్రిల్ 12: రాష్ట్రం లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు పరిశ్రమలను విస్తృతంగా ప్రోత్సహించి యువత చదువుకు తగ్గట్టు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొంది స్తోందని టీడీపీ నాయకుడు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తెలిపారు. నగరంలోని 6వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం వినోద్‌రెడ్డి పర్యటించి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణను గెలిపించాలని ప్రజలను కోరారు.

స్ట్రాంగ్ రూం పరిశీలన



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 12 : నెల్లూరు రూరల్లోని ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేయబోయే ఈవీఎంల స్ట్రాంగ్ రూంను కలెక్టర్ ఎం హరినారాయణన్, ఎన్ఎంసీ కమిషనర్ వికాస్‌మర్మత్ శుక్రవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూంతో పాటు, ఓట్ల లెక్కింపు గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ప్రాంతమంతా సీసీ నిఘాలో ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలు మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పటిష్ట పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

దళితుల భూమిని వలంటీర్లకు ఎలా ఇస్తారు?

● నెల్లూరు ఆర్డీవోకు సీపీఎం ఫిర్యాదు



ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న సీపీఎం నాయకులు

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 12 : సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ప్రస్తుత సమయంలో దళితులకు చెందిన వ్యవసాయ భూమిని వలంటీర్లకు ఎలా ఇస్తారని, ఇందులో రెవెన్యూ అధికారుల జోక్యం అభ్యంతకరమంటూ సీపీఎం నాయకులు నెల్లూరు ఆర్డీవో, నెల్లూరు రూరల్ ఆర్వో మలోలకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ ఆమంచర్ల పంచాయతీ మన్నవరప్పాడు గ్రామంలో సర్వే నెం. 93లోని 3 ఎకరాల భూమిని నాలుగు దళిత కుటుంబాలు 40 ఏళ్లుగా సాగుచేసుకుని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. ఆ కుటుంబాల్లోని ఒంటరి మహిళ అయిన బిరదవోలు ధనమ్మకు చెందిన భూమిలో తాజాగా స్థానిక వీఆర్వో సహాయంతో కొందరు వైసీపీ నాయకులు అక్రమంగా ప్లాట్లు వేసి వలంటీర్లకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ 20 రోజులుగా జరుగుతోందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అయోధ్య కాండపై ప్రవచనం

నెల్లూరు(హరనాథపురం), ఏప్రిల్ 12 : నగరంలోని రేబాల వారివీధిలోగల పీటీజీ రాజ్ టవర్స్‌లో పద్యసార స్వత పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరామ కథా తరంగిణి సప్తాహం జరుగుతోంది. శుక్రవారం అయోధ్య కాండపై ప్రవచ నం జరిగింది. రామాయణంలో అయోధ్య కాండ విశిష్టతను విశ్రాంత అధ్యాపకుడు పాలవరపు లక్ష్మీనరసింహారావు ఆకట్టుకునేలా విశదీకరించారు. భట్టారం సుబ్బు శ్రీనివాస్, మాధవి, ప్రపంచ తెలుగు సమాఖ్య రీజినల్ చైర్మన్ బలరా మయ్య నాయుడు, పద్య సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి సూరం చంద్రశేఖరం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఎస్ఆర్ విద్యార్థుల సత్తా

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని ఆ విద్యాసంస్థ ప్రతినిధి వరదారెడ్డి తెలిపారు. కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూనియర్ ఎంపీసీలో పీ హరి 465, ఎల్ లక్ష్మీశివాని, జీ చరణ్‌లు 464 మార్కులు, సీనియర్ ఎంపీసీలో జీ మానస 989, కే హన్షిత, వై రమ్యశ్రీ 986 మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపీసీలో ఆర్ భార్గవి 984, వై నిత్య 983 మార్కులు సాధించారని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి, జీఎం రాజేంద్రప్రసాద్, డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, జెడ్ఐ కే శ్రీనివాస్‌రెడ్డి, డీన్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల డీన్ జీ శ్రీరామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జూనియర్ ఎంపీసీలో మాచిరెడ్డి మనీష్‌సాయి, ఎస్ వెంకట ఉష్మశ్రీ 464 మార్కులు, ఎస్ గణేష్, బీ హర్షిత, ఎం హరీష్ 463 మార్కులు, బైపీసీ విభాగంలో కేవీఎస్ ప్రియాంక 433 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో డీ యజ్ఞశ్రీ 988, బైపీసీలో టీ శివ హారిక 987 మార్కులు సాధించారన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(జడ్పీ), ఏప్రిల్ 12 : నగరంలోని ఇరుకళలమ్మ సబ్ స్టేషన్, రాజేంద్ర నగర్ సబ్ స్టేషన్, కోటమిట్ట సబ్‌స్టేషన్, ఏకే నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో లైన్లకు మరమ్మతులు చేస్తున్నందున శనివారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నగర ఈఈ సోమశేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శివగిరి కాలనీ, రాజీవ్ గృహకల్ప, సాయి నగర్, ఇరగాళమ్మ సంఘం, గుప్తా పార్కు, బొమ్మ కేశవులు వీధి జెండా వీధి, కోటమిట్ట, గడ్డం వీధి, వీబీఎస్ కల్యాణ మండపం, రిత్విక్ లేఅవుట్, వేదాయపాళెం, సింహపురి కాలనీ, చైతన్యపూరి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేశారు. కిసాన్ నగర్, బంగ్లా తోట, నవాబుపేట, మార్కెట్ యార్డు, వెంకటేశ్వరపురం సబ్ స్టేషన్ల పరిధిలో కూడా లైన్లకు మరమ్మతులు చేస్తున్నందున ఉదయం 7.30 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీవీ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని ప్రకటించారు.

రామయ్యకు గన్నేరు పూలతో అర్చన



నెల్లూరు(సాంస్కృతికం), ఏప్రిల్ 12 : శబరి శ్రీరామక్షేత్రంలో జరుగుతున్న వసంత నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం ఉదయం స్వామి వారికి గుడోదక అభిషేకం జరిగింది. ఉదయం, సాయంత్రం జమ్మి సమిధలతో హోమం, గన్నేరు పుష్పాలతో అర్చన జరిగాయి.

రేపు అయ్యప్పగుడిలో విషు

నెల్లూరు(హరనాథపురం), ఏప్రిల్ 12 : నగరంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కేరళ సంప్రదాయం ప్రకారం ఆదివారం ఉగాది విషుకణి వేడుక జరుగుతుందని ఆలయ చైర్మన్ జీ శేషగిరిరావు తెలిపారు. శుక్రవారం ఆలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామి వారికి విశేష అభిషేకాలు, పూజలు జరుగుతాయని చెప్పారు. అయ్యప్ప సన్నిధి నుంచి భక్తులకు రూపాయి నాణేలను ప్రసాదంగా అందచేస్తారని తెలిపారు. భక్తులు తరలిరావాలని కోరారు. సమావేశంలో కత్తుల వెంకటరత్నం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫలించిన పవన్ భేటీ

- చల్లబడ్డ టీడీపీ నేతలు
- ఆరణి శ్రీనివాసులుతో కలసి పనిచేయండి... మీ కష్టాన్ని వృధా కానివ్వమంటూ భరోసా
- మరో దశాబ్దంపాటు చంద్రబాబుతో కలిసి నడవాలని వుందన్న జనసేనాని



పవన్‌తో సుగుణమ్మ, ఆరణి శ్రీనివాసులు, టీడీపీ నేతలు

తిరుపతి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తిరుపతి టీడీపీ నేతలతో జరిపిన భేటీ ఫలించింది. దాదాపు గంటపాటు ఆయన సుదీర్ఘంగా మాట్లాడిన తీరుతో టీడీపీ ముఖ్యనాయకులు చల్లబడ్డారు. జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుతో కలిసి పనిచేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు.తిరుపతి అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థిగా జనసేన తరపున ఆరణి శ్రీనివాసులును ప్రకటించి మూడు వారాలు కావస్తున్నా..ఇంకా కొందరు అలకపాన్పు దిగకపోవడంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టిసారించారు. శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరుపతికి చేరుకున్నారు.తిరుచానూరు సమీపంలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్లో కూటమి పార్టీలతో విడివిడిగా మాట్లాడారు. ముందుగా టీడీపీకి చెందిన 30 మంది ముఖ్యనేతలతో ఆయన భేటీ అయ్యారు. 'ఆరణి శ్రీనివాసులు అభ్యర్థిత్వం టీడీపీ అధినేత చంద్రబాబు , నేనూ కలిసి తీసుకున్న నిర్ణయం. ఆయన టికెట్ కోసం పార్టీలో చేరలేదు. చేరిన తర్వాతే టికెట్ ఇస్తామని చెప్పాం. అతను నాన్ లోకల్ అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నారు. స్థానికేతరుడు ఎందుకవుతారు? టీడీపీ, ప్రజారాజ్యం పార్టీలకు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. చంద్రబాబుకు బాగా సన్నిహితుడు. తిరుపతిలో సొంత ఇల్లు కూడా ఉంది. కాంట్రాక్టర్‌గా తిరుపతిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. కలసి పనిచేయండి. ఫలితాల తర్వాత మీకష్టాన్ని వృధాకానివ్వం' అంటూ రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేయడంతో అసమ్మతి నేతలు సైతం కాసేపు ఆలోచనలో పడి కలిసి పనిచేయడానికి అంగీకరించారు. టీడీపీ ఇంచార్జి సుగుణమ్మ కష్టం కూడా అందరికీ తెలుసునని, గత ఎన్నికల్లోనే ఆమె గెలిచారని, ఆమెకు ఏమి చేయాలో చేస్తామని హామీ ఇచ్చారు. ఆమెతో మళ్లీ ప్రత్యేకంగా మాట్లాడతానన్నారు. ఆరణి శ్రీనివాసులు గెలుపుకన్నా అరాచక శక్తుల ఓటమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టిన క్రమంలో.. అమెరికా అధ్యక్షులను ఏపీకి తీసుకొచ్చిన వ్యక్తి అలా జైలుగోడల మధ్య ఉండడం చూసి తాను చలించిపోయానన్నారు. కష్టకాలంలో అండగా ఉండాలని భేషరతుగా అక్కడే మద్దతు ప్రకటించానని, ఆ తర్వాత బీజేపీ నేతలు నరేంద్ర మోదీ, అమిత్ షాలతో మాట్లాడి కూటమిలో టీడీపీని చేర్చేందుకు కీలకంగా పనిచేశానన్నారు. తాను 45 సీట్లు అడిగితే 24 సీట్లకు తగ్గాల్సి వచ్చిందని, బీజేపీ వాళ్ల కోసం మరో 3 వదులుకుని 21 సీట్లకే పరిమితమయ్యానన్నారు. కేంద్రంలో బీజేపీ, ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తాయని సర్వేలన్నీ చెబుతున్నాయని, కేంద్ర సహకారం కావాలంటే బీజేపీ అవసరమనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దశాబ్దకాలం పాటు దార్శనికుడైన చంద్రబాబుతో కలిసి నడవాలనుకుంటున్నానని స్పష్టం చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు మాట్లాడుతూ తాను అనకాపల్లి టికెట్ ఆశించి నెల రోజులు ప్రచారం చేశానని....పొత్తులో భాగంగా వేరేవాళ్లకు ఇవ్వాల్సి రావడంతో తప్పుకున్నానన్నారు. ఈ భేటీలో ఎస్వీ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు మోహన్, సుగుణమ్మ, టీడీపీ నాయకులు నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, ఊకా విజయకుమార్, జేబీ శ్రీనివాస్, ఊట్ల సురేంద్ర నాయుడు, చినబాబు, మహేష్ యాదవ్, కంకణాల రజనీకాంత్ , ఆర్సీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి నుంచి వైసీపీని తరిమికొట్టాలి

జనసేన నాయకులకు పవన్ కల్యాణ్ పిలుపు

తిరుపతి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ధార్మిక క్షేత్రమైన తిరుపతిని కాపాడుకోవాలంటే, వైసీపీని ఓడించడమే మనందరి లక్ష్యం కావాలని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.టీడీపీ, జనసేన పార్టీలు బూత్ స్థాయి నుంచి ఒకే మాటగా, వ్యూహాత్మకంగా ఎలక్షనీరింగ్ చేయాలన్నారు. వైసీపీ ఓటమితోనే తిరుపతి ప్రజలు ఊపిరి తీసుకోగలరని తెలిపారు. శుక్రవారం రాత్రి ఇరు పార్టీల నాయకులతో వేర్వేరుగా సమావేశమైన ఆయన ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.జనసేన నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన కూటమి అవసరాన్ని వివరించారు.' 2009లో ప్రజారాజ్యం తరఫున చిరంజీవి పోటీ చేసిన సమయంలో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన వ్యక్తి చేసిన దౌర్జన్యాన్ని ఎవరూ మరచిపోలేదు. అదే వ్యక్తి ఈ అయిదేళ్లుగా తిరుపతిలో, తిరుమల కొండపై ఏ స్థాయిలో తన నైజాన్ని చూపిస్తున్నాడో..ఈ నియోజకవర్గ ప్రజలు ఎంత క్షోభ అనుభవిస్తున్నారో కూడా చూస్తున్నాం. ఇప్పుడు ఆయన వారసుడు వచ్చాడు. వైసీపీ అప్రజాస్వామిక చర్యలను, గూండాగిరీని అడ్డుకోవలసిన సమయం వచ్చింది. ఇది మనందరి సమష్టి బాధ్యతగా భావించాలి.తెలుగుదేశానికి ఉన్న సంస్థాగత నిర్మాణ బలాన్ని ఉపయోగించుకొని జనసేనకున్న జనాదరణను జోడించి ఈ ఎన్నికల్లో మన అభ్యర్థిని గెలిపించుకుందాం' అని సూచించారు.పార్టీ కోసం తొలి నుంచీ బాధ్యతగా వ్యవహరించిన ప్రతి నాయకుడికీ, కార్యకర్తకీ తగిన గుర్తింపు, ప్రాముఖ్యం ఇస్తామని చెప్పారు. తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్‌తో విడిగా భేటీ అయిన పవన్ కళ్యాణ్ తొలి నుంచీ తిరుపతిలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సంగతి, వైసీపీ నేతల వేధింపులకు గురై పోలీసు కేసులతో సతమతమైన సంగతి తనకు తెలియంది కాదన్నారు. అలాంటిది ఎన్నికల సమయంలో పార్టీని ఇబ్బంది పెట్టవద్దని కోరారు. కుటుంబానికి తనను పెద్దన్నగా భావించాలని, తనపై నమ్మకం వుంచాలని సూచించారు. దీంతో మెత్తబడిన కిరణ్ రాయల్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తనవంతు కృషి చేసేందుకు అంగీకరించారు.జనసేన ప్రధాన కార్యదర్శులు కె.నాగబాబు, టి.శివశంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి అజయ కుమార్ , కోశాధికారి ఎ.వి.రత్నం ,తిరుపతి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు పి.హరిప్రసాద్,నగర అధ్యక్షుడు జె.రాజారెడ్డి, పార్టీ నేతలు పగడాల మురళి, హరి, దినేష్ జైన్, మల్లి, వెంకట్ తదితరులు హాజరయ్యారు. అలాగే తిరుపతి పర్యటనలో భాగగా నగరానికి చెందిన ప్రముఖులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, వైద్యులు, తటస్థులతో పవన్ సమావేశమయ్యారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వననే ప్రకటన ఏ ఉద్దేశంతో చేసిందీ చెబుతూ కూటమి ఏర్పాటు, కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రాన్ని ఏ విధంగా రక్షించుకుంటామనేది వారికి వివరించారు.

ఎపిక్ కార్డుల వ్యవహారంపై విచారణ సాగుతోంది

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా





మహిళా వర్సిటీలో ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న ముఖేష్ కుమార్ మీనా

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 12 : తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా 35 వేల ఎపిక్ కార్డులు అక్రమంగా డౌన్‌లోడ్ చేసిన వ్యవహారంపై విచారణ కొనసాగుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు.తిరుపతిలోని మహిళా విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం ఆయన ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎపిక్ కార్డుల వ్యవహారంతో ప్రమేయం వున్న వారు ఏ స్థాయి వ్యక్తులైనా ఉపేక్షించే సమస్య లేదన్నారు. ఇప్పటికే బాధ్యులైన వారిపై శాఖాపరమైన విచారణ జరుగుతోందని, మరోవైపు పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసు దర్యాప్తు కొనసాగుతోందన్నారు.ముగ్గురు కంప్యూటరు ఆపరేటర్ల వద్ద అలాగే ఆర్డీవో కార్యాలయం నుంచీ కంప్యూటర్ హార్డు డిస్కులు స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు.ఎపిక్ కార్డులు డౌన్ లోడ్ చేసిన కంప్యూటర్ల ఐపీ అడ్రసులు వంటి సాంకేతికపరమైన వివరాలను అందించాలని ఈసీని దర్యాప్తు అధికారులు కోరారని,ఆ వివరాలను ఈసీ అందజేస్తుందని వెల్లడించారు.పోలీసు దర్యాప్తు ముగిశాక ఎపిక్ కార్డులను ఎవరు డౌన్‌లోడ్ చేయించారో తెలుస్తుందని, వారిపై తగిన చర్యలుంటాయని స్పష్టం చేశారు.

ఇంటర్ ఫలితాల్లో 7వ స్థానం

- ప్రభుత్వ కళాశాలల్లో తగ్గిన ఉత్తీర్ణత
- ఉత్తీర్ణతలో అమ్మాయిలదే ఆధిపత్యం





ఆర్‌ఐవో ప్రభాకర రెడ్డి

తిరుపతి(విద్య), ఏప్రిల్ 12 : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తిరుపతి జిల్లా ఏడవ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది తొలిసారిగా 26 జిల్లాల ప్రాతిపదికన నిర్వహించిన పరీక్షల్లో ప్రథమ ఇంటర్‌లో 29,915 మందికిగాను 20,919 మంది విద్యార్థులు పాసయ్యారు. 70 శాతం ఉత్తీర్ణతతో జిల్లాను 7వ స్థానంలో నిలిపారు. ద్వితీయ ఇంటర్‌లో 25,990 మంది విద్యార్థులకుగాను 21,062 మంది పాసయ్యారు. 81 శాతం ఉత్తీర్ణతతో జిల్లాను 7వ స్థానంలో నిలిపారు.ఒకేషనల్ విభాగం ప్రథమలో 1,086 మందికిగాను 595మంది పాసై 55 శాతం, ద్వితీయలో 963మందికి 652 మంది పాసై 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆర్‌ఐవో జీవీ ప్రభాకర రెడ్డి తెలిపారు.గతంలోలాగే ఈ ఏడాది కూడా ఉత్తీర్ణతలో అమ్మాయిలే ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ప్రథమ సంవత్సర జనరల్ విభాగంలో 15,319 బాలురకుగాను 10,220 మంది పాసై 67 శాతం ఉత్తీర్ణత నమోదుచేయగా 14,596 మంది బాలికలకుగాను 10,699 మంది పాసై 73 శాతం ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సర బాలుర విభాగంలో 13,012 మందికిగాను 10,218 మంది పాసై 79 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా 12,978 మంది బాలికలకు 10,844 మంది పాసై 84 శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రథమ ఒకేషనల్లో 586 మంది బాలురకు 250 మంది పాసై 43 శాతం ఉత్తీర్ణత సాధించగా 500 బాలికలకు 345 మంది పాసై 69 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.ద్వితీయ ఒకేషనల్‌లో 477మంది బాలురకు 248 మంది పాసై 52 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా 486 మంది బాలికలకు 404 మంది పాసై 83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ, హైస్కూల్ ప్లస్‌లలో తగ్గిన ఉత్తీర్ణత

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు ఆశించినంత ఉత్తీర్ణత సాధించలేకపోయాయి. 21 ప్రభుత్వ కళాశాలల నుంచి ప్రథమలో 1707 మందికిగాను 684 మంది ఉత్తీర్ణులు కాగా ద్వితీయలో 1434 మందికిగాను 755 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఒకేషనల్ ప్రథమలో 830 మందికి 432మంది పాసవ్వగా ద్వితీయలో 707మందికి 473మంది పాసయ్యారు. 20 హైస్కూల్ ప్లస్‌లకు సంబంధించి ప్రథమలో 533మందికి 173మంది పాసవగా ద్వితీయలో 226 మందికి కేవలం 95మంది మాత్రమే ఉత్తీర్ణులు కావడం గమనార్హం.

100శాతం ఉత్తీర్ణత

సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఎంపీసీ విద్యార్థిని మునిశ్రీ 939 మార్కులు, దిలీప్‌కుమార్ 920, బైపీసీలో వినోలియా 949 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను లక్ష్మీప్రసాద్ 458, తనుష్ 446, మార్కులు సాధించారు.గురుకుల కళాశాలలో బైపీసీలో డి.లావణ్య 986,మొదటి సంవత్సరం ఎంపీసీలో రోజా 463, త్రిష 461, మానస 459, బైపీసీలో 440 మార్కులకు గాను గీతిక 427,హర్షిత 426, భువన భాషిత 421మార్కులు సాధించారు.దొరవారిసత్రం మండలంలోని కస్తూర్బా కళాశాల కూడా వందశాతం ఉత్తీర్ణత సాధించింది.

మే 24నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 1 వరకు జరుగనున్నాయి. ప్రతీ రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30వరకు రెండు సెషన్లలో ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు పరీక్షలు జరుగనున్నాయి. అంతకంటే ముందు మే ఒకి నుంచి 4వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి ఈనెల 18 నుంచి 24వ తేదీలోపు విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి వుంటుంది. కాగా ఇంటర్ ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు, ఫెయిల్ అయినవారు ఎలాంటి ఆందోళనకు, ఒత్తిడికి లోనుకావద్దని విద్యార్థులు తల్లిదండ్రులుకూడా పిల్లలకు మనోధైర్యాన్ని కల్పించి అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలి.

మేనేజ్‌మెంట్ల వారీగా ఫలితాలు

ఏపీఆర్జేసీ కళాశాల నుంచి ప్రథమ ఇంటర్ జనరల్ విభాగంలో 94మంది విద్యార్థులకుగాను 81మంది పాసవ్వగా ద్వితీయలో 68మందికిగాను 61మంది పాసయ్యారు.నాలుగు ఎయిడెడ్ కళాశాలల నుంచి ప్రథమలో 1559మందికిగాను 1011మంది పాసవగా ద్వితీయలో 1281మందికిగాను 1003మంది పాసయ్యారు. 10 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 583మందికిగాను 498 మంది, ద్వితీయలో 585 మందికిగాను 520మంది ఉత్తీర్ణులయ్యారు. మూడు ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలల నుంచి ప్రథమలో 247మందికిగాను 193 మంది, ద్వితీయలో 214మందికి 176మంది పాసయ్యారు. రెండు బీసీ రెసిడెన్షియల్ కళాశాలలనుంచి ప్రథమలో 240 మందికిగాను 238 మంది, ద్వితీయలో 172మందికిగాను 169 మంది ఉత్తీర్ణులయ్యారు.రెండు ఇన్సెంటివ్ కళాశాలల్లో ప్రథమలో 77 మందికి 29 మంది, ద్వితీయలో 83మందికి 54మంది, 5 కేజీబీవీల్లో ప్రథమలో 127మందికి 71మంది, ద్వితీయలో 109మందికి 87మంది, ఐదు ఏపీ మోడల్ స్కూళ్లలో ప్రథమలో 264మందికి 133మంది, ద్వితీయలో 282మందికి 219మంది ఉత్తీర్ణులయ్యారు.111 ప్రైవేటు అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమలో 24388 మందికి 17743మంది, ద్వితీయలో 21449 మందికి 17839 మంది ఉత్తీర్ణులయ్యారు.ప్రైవేటు కాంపోజిటివ్ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 96మందికిగాను 65మంది, ద్వితీయలో 87మందికిగాను 84మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 185 కళాశాలలకు సంబంధించి ప్రథమలో 29915 మందికిగాను 20919మంది, ద్వితీయలో 25990 మందికిగాను 21062మంది, ఒకేషనల్ ప్రథమలో 1086 మందికి 595మంది, ద్వితీయలో 963మందికి 652మంది ఉత్తీర్ణులయ్యారు.

అభివృద్ధి మరిచిన వైసీపీ ప్రభుత్వం: పాశం



ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, టీడీపీ నేతలు

చిల్లకూరు, ఏప్రిల్ 12: వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధిని మరిచి దోపిడీనే లక్ష్యంగా పాలన సాగించిందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లిపేడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు చిల్లకూరు మండలంలో సిలికాను అక్రమంగా తవ్వేసి వేలకోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలో మైనింగ్ కార్యకలాపాలు సజావుగా జరగకుండా అడ్డుకుంటున్న అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. సీఎం జగన్‌కు సహజ వనరులను దోచుకోవడమే తప్ప సుపరిపాలన తెలియదన్నారు. సంపదను సృష్టించే సత్తా చంద్రబాబునాయుడుకే ఉందని, సుపరిపాలన అందాలంటే రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. వల్లిపేడు పంచాయతీలో టీడీపీ హయాంలో రూ.5కోట్లతో పలు అభివృద్ధి పనులను చేశామని, వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పని కూడా జరగలేదన్నారు. కార్యక్రమంలో ఎస్వీ రమణారెడ్డి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, నెల్లటూరు చిరంజీవి, మురళీకృష్ణ, షఫీ, నాగరాజు, శంకరయ్య, అన్నం మునిశేఖర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటకృష్ణయ్య, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్‌లో అక్రమ వసూళ్లను అరికట్టండి

గూడూరు అర్బన్, ఏప్రిల్ 12: మైనింగ్ లైసెన్స్‌దారుల నుంచి కొందరు అక్రమ వసూళ్లను అరికట్టాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ అన్నారు. మైనింగ్ సిండికేట్ మాఫియా అరాచకాల నుంచి కాపాడాలని కోరుతూ లైసెన్స్‌దారులు శుక్రవారం జనసేన నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గూడూరు డివిజన్ పరిధిలో క్వార్ట్జ్, పల్స్‌పర్ మైనింగ్ నిర్వహిస్తున్న లైసెన్స్‌దారుల నుంచి కొందరు అక్రమంగా జేట్యాక్స్ పేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని, వీరికి మైనింగ్ శాఖ అధికారులు వత్తాసు పలుకుతుండడంతో లైసెన్స్‌దారులు వ్యాపారాలు సాగించలేకపోతున్నారన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు విచారణ నిర్వహించి జేట్యాక్స్ వసూళ్లను అరికట్టడంతో పాటు వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చంద్రనీల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



ఓటు హక్కు గురించి వివరిస్తున్న సచివాలయ సిబ్బంది

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12: ఓటు హక్కు వినియోగంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీఐ మధుబాబు అన్నారు. శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలో పలు వార్డుల్లో సచివాలయ సిబ్బంది, పోలీసులు ఇంటింటికీ వెళ్లి ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రహీం రెడ్డి, సచివాలయ సిబ్బంది విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి

చిట్టమూరు, ఏప్రిల్ 12: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటును వినియోగించుకోవాలని ఎంపీడీవో నాగరాజు అన్నారు. శుక్రవారం ఆరూరు, చిల్లమూరు, రామాపురం, మొలకలపూడి గ్రామాల్లో పర్యటించిన ఆయన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామస్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంసీసీ సిబ్బంది కానిస్టేబుల్ శంకర్ తదితరులు ఉన్నారు.

వైభవంగా రథోత్సవం



రథంపై ఊరేగుతున్న సంగమేశ్వరుడు

కోట, ఏప్రిల్ 12: మండల పరిధిలోని గూడలిలో గల కామాక్షీదేవి సమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవం కనుల పండువగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ప్రాంగణం నుంచి వందలాది మంది భక్తుల సమక్షంలో సంగమేశ్వరుడు, కామాక్షీదేవి అమ్మవార్లు రథంలో ఊరేగారు. అనంతరం స్వామి, అమ్మవార్లతో ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ వైభవంగా జరిగింది.

కందనూరు బాపూజీ సేవలు చిరస్మరణీయం



కందనూరు బాపూజీకి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

నాయుడుపేట, ఏప్రిల్ 12: కందనూరు బాపూజీ భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన చేసిన సేవలు సజీవంగా ఉన్నాయని ప్రముఖులు అన్నారు. నాయుడుపేట స్వర్గధామంలో శుక్రవారం కందనూరు బాపూజీ సంస్మరణ సభను డీసీసీబీ మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి ఆట్లాడుతూ ఉపాధ్యాయుడైన బాపూజీ విద్యార్థులకు మంచి నడవడికతో పాటు క్రమశిక్షణ అలవడేలా కృషి చేశారని కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ చేశాక అవిశ్రాంతంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందించారన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న శ్మశాన వాటికను అన్ని మౌలిక సదుపాయాలతో ఆధునీకరించి స్వర్గధామంలా ఏర్పాటు కావడంలో ఆయన తొలి అడుగు ఎనలేని కృషి ఉందన్నారు. కాగా, నాయుడుపేట పట్టణ స్వర్గధామం అభివృద్ధికి పలువురు దాతలు విరాళాలు అందజేశారు. కర్మక్రియల భవనానికి ప్రముఖ పారిశ్రామికవేత్త పెసల జయరాజగోపాల్ రూ.1.5 లక్షలు, చిగురవాడ శశిధర్, అంకిపాటి పాండురంగా 50 కుర్చీలు, ట్రినిటీ ఆస్పత్రి ఛైర్మన్ ఆదవరం నాగురయ్య ఫర్నిచర్, బట్టా సుబ్రహ్మణ్యం కూలర్, ఏ.బలరాం, నాగరాజులు సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ ఉదయ్‌శంకర్, మునగాల కృష్ణారావ్, సంజయ్, చదలవాడ కుమార్ పీ వెంకటేశ్వర్లు, సిద్దయ్య, గాదిరెడ్డి గోపీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.01 కోట్లు

తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.01 కోట్లు లభించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ గురువారం లెక్కించి శుక్రవారం ఉదయం ప్రకటించింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తడ, ఏప్రిల్ 12: 220-132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, బాలాయపల్లి, డక్కిలి, వెంకటగిరి మండలాల్లో శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసన్నకుమార్ తెలిపారు.

గూడూరు అర్బన్: పట్టణంలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆశాఖ డీఈ ప్రసాద్ శుక్రవారం తెలిపారు.

జనారణ్యంలోకి చుక్కల దుప్పి

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12: సూళ్లూరుపేటలో షార్ ఉద్యోగులు నివాసం ఉండే డీఆర్‌డీఎల్ కాలనీలో శుక్రవారం ఓ చుక్కల దుప్పి తిరుగుతుండటాన్ని స్థానికులు గమనించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. డీఆర్‌డీఎల్ కాలనీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఫారెస్ట్, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకొని జింకను పట్టుకొని షార్ అడవుల్లో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి జగదీష్, ఫారెస్ట్ అధికారి నరసింహారావు, సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.



పెరిమిటిపాడు వద్ద అటవీ భూముల్లో గ్రావెల్ తవ్వకాలు - మట్టి తవ్వడంతో ఏర్పడిన గోతులు - మంగళంపాడు సమీప పొలాల్లో ఇసుక డంపింగ్

అడ్డుకునేవారెవరు?

- నిత్యం గ్రావెల్ తవ్వకాలు
- యథేచ్ఛగా అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12: అడిగే వారూ లేరు... అడ్డుకునేవారు లేరూ అన్నట్లు ఇసుక, మట్టి మాఫియా రెచ్చిపోతోంది. చెరువులు, ప్రభుత్వ, అటవీ భూములన్న తేడా లేకుండా గ్రావెల్‌ను తవ్వేస్తున్నారు. కాళంగి నది నుంచి ఇసుకను అక్రమ రవాణా సాగిస్తున్నారు. రేయింబవళ్లు అంటూ అక్రమ రవాణా సాగుతోంది. ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్నా అధికార పార్టీ నాయకుల అక్రమ రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. సూళ్లూరుపేట పట్టణంతో పాటు, తడ తదితర ప్రాంతాల్లో వెలసిన వెంచర్లకు మట్టిని తరలించి లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్నారు. సూళ్లూరుపేట మండలం పెరిమిటిపాడు చెరువు, పక్కనే ఉన్న భూముల్లో ఎక్స్‌కవేటర్ల సాయంతో మట్టి, గ్రావెల్‌ను తవ్వి వెంచర్లకు తరలిస్తున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పరిసరాల్లో ఉన్న అటవీ భూముల్లో సైతం గ్రావెల్‌ను తవ్వేస్తున్నారు. ఫారెస్టు అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అదేవిధంగా కాళంగి నది నుంచి రోజూ ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. ఇలుపూరు, మంగళంపాడు, వెంగలాపురం ప్రాంతాల నుంచి కాళంగి నదిలో ఇసుక తవ్వి సమీప పొలాల్లో, గ్రామాల్లో డంపింగ్ చేసుకొని పరిశ్రమలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. పెరిమిటిపాడు చెరువు, పక్కనే అటవీ భూముల్లో యంత్రాలు పెట్టి గ్రావెల్‌ను పట్టపగలే తవ్వుతున్న రెవెన్యూ, మైనింగ్, ఎస్ఈబీ, అటవీశాఖ అధికారులు పట్టించుకోవడంలేదు. అధికారులు మామూళ్లు తీసుకొని అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని స్థానిక గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రావెల్, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

చంద్రబాబుతోనే స్థిరమైన అభివృద్ధి, సంక్షేమం: పరసా రత్నం



శ్రీదరమల్లిలో మాట్లాడుతున్న మాజీమంత్రి పరసా రత్నం

దొరవారిసత్రం, ఏప్రిల్ 12: చంద్రబాబు నాయుడుతోనే స్థిరమైన అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి పరసా రత్నం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీదరమల్లిలో సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరసారత్నం మాట్లాడుతూ సీఎం జగన్ అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఉత్తుతి బటన్‌లను నొక్కుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. మద్యం నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి నాసిరకం బ్రాండ్లు విక్రయిస్తూ వేలాది కోట్లు దోచుకుంటూ పేదల ఉసురుతీస్తున్నారని ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సంపద సృష్టించి, స్థిరమైన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతారని అన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే శాంతిభద్రతలతో పాటు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ, తిరుపతి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులునాయుడు, చింతల సతీష్‌చంద్ర, ఎస్ఆర్ఐ వెంకట్‌గుప్తా బృందం, మనోహర్‌రెడ్డి, పురుషోత్తంయాదవ్, సుధాకర్, ప్రసాద్‌నాయుడు, చంద్రయ్యనాయుడు, సుబ్రహ్మణ్యం, నాగేంద్రనాయుడు, సుజాత, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయం తథ్యం: లక్ష్మీసాయిప్రియ



సంగపల్లి గ్రామస్తుల సమస్యలు తెలుసుకొంటున్న లక్ష్మీసాయిప్రియ

డక్కిలి, ఏప్రిల్ 12: త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ స్పష్టం చేశారు. డక్కిలి మండలంలోని సంగనపల్లిలో శుక్రవారం జయహో బీసీ సదస్సు, రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా దెబ్బతిన్న రోడ్లు, పాడైపోయిన కాలువలు, తాగునీటి కోసం అవస్థలు, సాగునీటి ఇబ్బందులతో అన్నదాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దర్శనమిస్తున్నాయని చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి అన్నది జరగలేదని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రాగానే వలంటీర్లకు మంచి భవిషత్ వుంటుందని, తొందరపడి రాజీనామా చేయొద్దని సూచించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా ప్రతి నెల రూ.10 వేతనం ఇస్తారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు వలంటీర్ల చేత వెట్టి చాకిరి చేయించుదన్నారు. అంతకుముందు ఆమె జయహో బీసీ నినాదంతో ఎల్లావజ్జలపల్లి, సంగనపల్లి దళితవాడ గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, చెలికం భాస్కరరెడ్డి, కుమార్ యాదవ్, వీపీ చౌదరి, అయ్యపరెడ్డి, చంద్రయ్య, రవిచంద్ర, కోటేశ్వరరావు, గరిటి చెంచయ్య, సురేష్, పచ్చూరు నరసయ్య నాయుడు, పులి జనార్ధనరెడ్డి, పెంచలరెడ్డి, దుగ్గి వెంకటేశ్వర్లు, పోట్టా మునెయ్య, వంశీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సుకుమార్, హేమంత్ చౌదరి, నాని, యంటి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి: పట్టణ పరిధిలోని 6వ వార్డులో కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద విద్యార్థినులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అలాగే 18వ వార్డులో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రచారం చేశారు. తన కుమార్తె లక్ష్మీసాయిప్రియను గెలిపించాలని ప్రజలను కోరారు.

ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



సాయికృష్ణ, పోతన్, స్వప్న

కోట, ఏప్రిల్ 12: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. కోటలోని మహాత్మ జ్యోతిరావుపూలే జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు 80 మందికిగాను 78 మంది, రెండో సంవత్సరంలో 120 మందిగాను 120 మంది ఉత్తీర్ణత సాధించారు. గురుకులంలో రెండో సంవత్సరం ఎంపీసీలో సాయికృష్ణ 987 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, బైపీసీ విభాగంలో చంద్రమోహన్ 964 మార్కులు, సీఈసీలో శ్రావణ్ 909 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని గురుకులం జిల్లా కన్వీనర్ నారాయణరావు తెలిపారు. అదేవిధంగా అంబేడ్కర్ గురుకులం ప్రథమ సంవత్సరంలో 52 మందికి 42 మంది, రెండో సంవత్సరం ఇంటర్‌లో 58 మందికి 58మంది, చిట్టేడు గిరిజన గురుకుల పాఠశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు 77మందికి 69 మంది, రెండో సంవత్సరంలో 61 మందికి 61 మంది ఉత్తీర్ణత సాధించారు.

నాయుడుపేట టౌన్: పట్టణంలోని పెసల గుర్రప్పశెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్‌లో 37 శాతం, సీనియర్ ఇంటర్‌లో 44 శాతం, అంబేద్కర్ గురుకుల కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 58.62 శాతం, సీనియర్ ఇంటర్‌లో 50శాతం, అలాగే గురుకుల బాలికల కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 83.75 శాతం, సీనియర్ ఇంటర్‌లో 93.75శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్స్ హనుమంతరావు, మల్లికార్జున రావు, రూత్ రమేల తెలిపారు.

గూడూరు: పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం ఎంపీసీ విద్యార్థినీ పావని 916 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జిలానీ తెలిపారు.

చిల్లకూరు: స్థానిక గురుకులం మొదటి సంవత్సరంలో 47మంది విద్యార్థులకు 21 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 44 మంది విద్యార్థులకు గానూ 24 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో కిరణ్‌కుమార్ 922 మార్కులు, బైపీసీలో చందు 809 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మీరాసాహెబ్ తెలిపారు.

వెంకటగిరి టౌన్: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 77శాతం, ద్వితీయ సంవత్సరంలో 92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తులసీ జ్యోతి శుక్రవారం తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో ధవనిక 454 మార్కులు, బైపీసీలో దామిని పద్మావతి 419 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పోతన్ 960, బైపీసీలో స్వప్న 953 మార్కులు సాధించారు. అలాగే ఏపీఆర్‌జేసీలో మొదటి సంవత్సరం విద్యార్థులు 86.1శాతం, ద్వితీయ సంవత్సరంలో 89.71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సారాబాయి తెలిపారు. అలాగే విశ్వోదయ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 45శాతం, ద్వితీయ సంవత్సరంలో 51 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కేశవకుమార్ తెలిపారు.

దొరవారిసత్రం: స్థానిక బీసీ గురుకుల కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరంలో 120 మంది విద్యార్థులకు 119మంది, ద్వితీయ సంవత్సరంలో 92 మందికి 91 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మావిళపాడులోని మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 21మందికి 16 మంది, ద్వితీయ సంవత్సరంలో 28 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే కస్తూర్బా కళాశాలలో మొదటి, ద్వితీయ సంవత్సరాల్లో 32 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



గూడూరు అర్బన్, ఏప్రిల్ 12: స్థానిక ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ హరిప్రసాద్ సహకారంతో గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా మాట్లాడుతూ ప్రతినెలా క్రమం తప్పకుండా జేవీవీ ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ రవి, వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, పురుసోత్తమరావు, చెంచునారాయణ, రామమోహన్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీజీఈ సెట్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 12: ఏపీ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఎస్వీయూ ఏపీపీజీఈ సెట్-2024 ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ టి.రమ్యశ్రీ తెలిపారు. ఎంటెక్, ఎంఫార్మసీ, ఫార్మాడీ కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన ఈ పరీక్షకు ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. మే 12వ తేదీ వరకు అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రవేశ రుసుం ఓసీలకు రూ.1,200, బీసీలకు రూ.900, ఎస్సీ, ఎస్టీలకు రూ.700గా నిర్ణయించినట్లు వెల్లడించారు. మే 29, 30, 31 తేదీల్లో 13 సబ్జెక్టులకు పరీక్షలు ఉంటాయని తెలిపారు.

కేంద్ర బలగాల కవాతు

కోట, ఏప్రిల్ 12: మండల పరిధిలోని సముద్రతీర ప్రాంతాలైన గోవిందపల్లిపాలెం, శ్రీనివాసపురం, వాయుల్లదొరువు, కొత్తపట్నం, గోవిందపల్లి గ్రామాల్లో శుక్రవారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలంటూ కోరారు.

విద్యార్థులకు ప్రశంస పత్రాలు

నాయుడుపేట టౌన్, ఏప్రిల్ 12: నాయుడుపేట పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ టాలెంట్ సర్చ్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శుక్రవారం అర్బన్ సీఐ శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి రవీంద్ర, ఏసీ వెంకటేశ్వర్లు, డీమ్ శ్రీనివాసులు, సిబ్బంది రేఖ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న సీఐ

మద్యం విక్రయాల్లో లక్ష కోట్లు లూటీ: పాశం

గూడూరు, ఏప్రిల్ 12: మద్యపాన నిషేధం అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు లూటీ చేశారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కూటమి సభ్యులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పిన హామీని తుంగలో తొక్కి ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారన్నారు. కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ ఎంతో మంది మరణాలకు జగన్ కారణమయ్యారని ఆరోపించారు. మద్యం అమ్మకాల్లో డిజిటల్ చెల్లింపులను నిషేధించి అవినీతికి ఆస్కారం ఇచ్చారని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమంగా వైసీపీ నాయకులకు మద్యం సరఫరా చేసేందుకు ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డి ప్రణాళిక రూపొందిస్తున్నారని, ఛైర్మన్ విధులను నుంచి ఆయనను తొలగించాలన్నారు. జే బ్రాండ్లను విక్రయిస్తూ లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టిన జగన్‌ను ఎన్నికల్లో ఓడించాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే కూటమిని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, ఇశ్రాయిల్‌కుమార్, అబ్దుల్‌రహీం, తీగల చంద్రశేఖర్, పేటేటి చంద్రనీల్, ఇంద్రవర్ధన్, మనోజ్‌కుమార్, పెంచలయ్య, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

మద్య నిషేధంపై జగన్ మడమ తిప్పేశారు: విజయశ్రీ



కుదిరిలో నెలవల విజయశ్రీని సన్మానిస్తున్న మహిళలు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12: అధికారంలోకి రాగానే మద్య నిషేధం, సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి రాగానే మడమ తిప్పేశారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని కేసియన్ గుంట, కుదిరి, చెరువు కండ్రిగ, తిప్పకండ్రిగ గ్రామాల్లో మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, టీడీపీ జిల్లా అధికారి ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఇటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ నాశిరకం బ్రాండ్‌లను విక్రయిస్తూ పేదల ఉరుసు తీస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొక్కు శంకరయ్య, గురుకల సుబ్రహ్మణ్యం, గురుకల తిరుమలరావు, సర్పంచు కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి, రాజసులోచనమ్మ, తిరుపాల్, బొమ్మన్ ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

మనుక్రాంత్ రాజీనామాతో పార్టీకి నష్టం లేదు

జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12: జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి రాజీనామా వల్ల పార్టీకి ఎటువంటి నష్టం లేదని సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మనుక్రాంత్ రెడ్డి ఇన్నాళ్లు జనసేనలో ఉంటూ సొంత ఎజెండాతో పనిచేశారని, పార్టీకి ఉపయోగపడే పనులు చేయలేదని విమర్శించారు. వర్గాలు సృష్టించి పనిచేసే నాయకులను అణగతొక్కే ప్రయత్నం చేశారని, జిల్లాలో ఉన్న ఇన్‌చార్జిలతో కూడా ఆయనకు సఖ్యత లేదన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు కాటయ్య, సతీష్, కిరణ్‌కుమార్, రమణ, స్వప్నజ, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

బలరాముడిగా బాలాంజనేయస్వామి



సూళ్లూరుపేట, ఏప్రిల్ 12: సూళ్లూరుపేటలోని బాలాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామనవమి వసంతోత్సవాల్లో భాగంగా శుక్రవారం బాలాంజనేస్వామి బలరామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసి విశేష పూజలు చేశారు. అదేవిధంగా బ్రాహ్మణ వీధిలో ఉన్న సీతారాముల దేవస్థానంలో వసంత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీరాముడు నరసింహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లికార్జున శర్మ భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు.

చెరువు పరిరక్షణ కమిటీ ఏర్పాటు

చిల్లకూరు, ఏప్రిల్ 12: మండలంలోని ముత్యాలపాడు చెరువుకు సంబంధించి శుక్రవారం మత్స్యకార సహకార సంఘం, మత్స్యశాఖ అధికారుల సమక్షంలో పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. సభ్యులుగా రాఘవయ్య, పెద్దరమణయ్య, వెంకటసుబ్బయ్య, ఏడుకొండలు, రామయ్య, శాతమ్మ, హరికృష్ణ, సుబ్బరావమ్మను ఎంపిక చేశారు. ప్రస్తుతం చెరువు వివాదంలో ఉన్నందున చెరువు పరిరక్షణ కోసం కమిటీని ఏర్పాటు చేసినట్లు సంఘం సభ్యులు, మత్స్యశాఖ అధికారులు తెలిపారు.

మద్యం స్వాధీనం: 9 మంది అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 12: జిల్లాలోని పలు ప్రాంతాల్లో సెబ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకున్నారు. 9 మందిని అరెస్టు చేశారు. కారు సీజ్ చేశారు. సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర వివరాల మేరకు.... తిరుపతి రూరల్ పరిధిలో బీ.చంద్ర నుంచి 10 బాటిళ్లు, వెంకటగిరి పరిధిలో కొత్తపల్లి మహేష్ నుంచి 12, పుత్తూరు పరిధిలో పద్మావతి నుంచి 20, సూళ్లూరుపేట పరిధిలో వళ్లూరు అంజమ్మ నుంచి 10, బీవీ పాలెం చెక్‌పోస్టు వద్ద తమిళనాడు నుంచి కారులో వస్తున్న నగేష్, వినయ్‌కుమార్ నుంచి 9, శ్రీకాళహస్తిలో రాజశేఖర్ నుంచి 13, గూడూరు పరిధిలో జనార్ధనరెడ్డి నుంచి12, నాయుడుపేట పరిధిలో పెరుమాల్ నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేశారు.

వెంకన్న సేవలో ప్రముఖులు

తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్ కుమార్ మీనా, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, చీఫ్ విప్ ప్రసాద్‌రాజు, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీ టూరిజం ఎండీ కన్నబాబు, టీటీడీ మాజీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, తెలంగాణ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఉన్నారు. వీరికి ఆలయాధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు.